
కథలు

# పేదరాసి పెద్దమ్మ కథలు-2



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# పేదరాశి పెద్దమ్మ కథలు.

(రెండో భాగం)

లక్ష్మీకాంత మోహన్

ఉమా పబ్లిషర్సు,

విజయవాడ-1.

# ఇందులో


- ★ నల్లాడూ యెఱ్రిడూ
- ★ కొత్తరకం దేముళ్లు
- ★ కుమతి సుమతి
- ★ యెత్తుకు పైయెత్తు
- ★ రాతా గీతా
- ★ గుడ్డిగాడి వరాజులు
- ★ చదువు సంధ్యలు
- ★ సులుసూత్రం

# నల్లాడూ యెర్రాడూ

( తొమ్మిదోనాటి రాత్రి అవ్వచెప్పిన కథ. )



అప్పుడే పొద్దుగూకింది. పూటకూళ్ళభోజనానికై అవ్వయింటికి వచ్చినవాళ్ళల్లో వొక ముసలాడు వున్నాడు. ఆ ముసలాడు తక్కినవాళ్ళు స్నానంచేస్తుంటే, నావద్ద కూచుని యేమీతోచకగాబోలు నా వూరూ పేరూ అడిగాడు. చెప్పాను. ఆ తర్వాత ‘‘నీకు పిల్లలెంద” రన్నాడు. ముగ్గురన్నాను. నీకుమల్లే వుంటారా అన్నాడు. అంటే యెర్రగా వుంటారా అని అర్థమన్నమాట.

ఆమాట అవ్వ గ్రహించి అడ్డుకచ్చింది. "తాతగారు ఆ ప్రశ్న అడగటం బాగానేవున్నది. యివాళ అందుకు సంబంధించిన కథ చెప్పుతాలే" అన్నది.

ఆపైన మేమంతా అన్నాలు తిన్నతర్వాత చెపుతున్నా వినమని అవ్వ కథ ప్రారంభించింది :

నాయనా, వెనక వొకవూళ్ళో వల్లాడు, యెర్రాడు అనే యిద్దరు రైతులు వుండేవాళ్ళు. వాళ్ళకి పెద్దగా పొలం యేమీలేదు. యేదో చేరెడంతకొండ్రమాత్రం వున్నది. దానికితోడు యింకా నాలుగెకరాలు మోసయ్య అనే భూస్వామివద్ద కౌలుకితీసుకొని యేదో చాకిరీజేసుకొని బతుకుతావుండేవాళ్ళు.

అలావుండగా యేంజరిగిందంటే, యెట్లాబోయినా లేనివాళ్ళగా! ఆపర్నే యెందుకైతేనేమి మోసయ్యవద్ద యెందుకోవొకందుకు డబ్బు అప్పుగా తీసుకొన్నారు. అది వడ్డీమీదవడ్డీ పెరుగుతున్నది.

కాని, ఆ డబ్బుమాత్రం చెల్లించేస్థితిలో ఆ యిద్దరూ లేరు. అందుకుతోడు మోసయ్య యెంత ప్రయత్నంచేసినా ఆ యిద్దరూ మగతాకిచేస్తున్న తనభూమికి మగతారేటు పెరిగేట్లులేదు. యెందుకనంటే ఆ భూమి ఆ యిద్దరికీ తప్పితే అందుబాటులో లేదు. ఆ యిద్దరూ ఒక్కమాటమీద నిలిచి యిటు అప్పుతీర్చకుండానూ, అటు కౌలురేటు పెరక్కుండానూ జాగ్రత్తపడుతూ వస్తున్నారు.

కనక ఆ యిద్దరిఐకమత్యమూ చెడగొట్టనంత వరకూ యేమీ లాభంలేదు. అందుకని మోసయ్య అనేక పన్నాగాలు పన్నాడు. "వొరే, నిన్ను యెర్రాడు లంజా కొడుకు అన్నాడురా" అని నల్లాడికి చెప్పాడు. "నల్లాడు నిన్ను బూతులుతిట్టాడ్రా" అని యెర్రాడికి చెప్పాడు. యింకా అదన్నాడు, యిదన్నాడు. మోసయ్య యెన్ని మోస పుమాటలు జెప్పినా ఆ యిద్దరూ తగువాడుకోలేదు. అందు వల్ల మార్గమేమిటా అని మోసయ్య తెగ ఆలోచించాడు.

అట్లా ఆలోచించగా ఆలోచించగా వొక మంచి ఆలోచనతట్టింది. వొకనాడు నల్లాడు మోసయ్యయింటికి యేదోపనిమీద వచ్చాడు. మోసయ్య అతడికి బాగా మర్యా దలూ సర్యాదలూ చేశాడు చేసి, "విన్నావా?" అన్నాడు.

"యేమిటండీ అన్నాడు" నల్లాడు.

"యేమిటేమున్నదిరా, పిచ్చాడా! యేంచెప్పాలో తోచకుండావున్నది. మొన్న యెర్రాడిచేలో గేదెలుపడి మేసినయ్యంటగదూ? ఆ గేదెలు నీవేనంట. నువ్వు నల్లగా నల్లకుక్కకిమల్లే వుంటావంట. కుక్కవుగాబట్టే వాడిచేలో గేదెల్ని తోలి మేపావంట!" అన్నాడు మోసయ్య.

నల్లాడు నల్లగా, కారుసలుపుగా ఉంటాడు. తన రంగుకి తనకే సిగ్గుకూడాను. అట్లాంటివాడు యెప్పుడైతే తాను నల్లకుక్కకిమల్లే వున్నాడని యెర్రాడు అన్నాడని

విన్నాడో ఆపటున నల్లాడికి సత్రపున మండుకొచ్చింది. ఆఁహాఁ, అదా సంగతి అనుకొని వూరుకొన్నాడు.

సరే, ఆమర్నాడే యేదోపనిమీద యెర్రాడుగూడా మోసయ్యయింటికి కొచ్చారు. అప్పుడు యెర్రోణ్ణిగూడా కూచొబెట్టి చక్కగా మర్యాదచేసి, "విన్నావా?" అన్నాడు మోసయ్య.

"యేమి" టన్నాడు యెర్రాడు.

"యేమిటేమున్నది? యెట్లాచెప్పాలో నాకు తోచడంలేదు" అని యెర్రాడిచెవిలో యేదోవూదాడు మోసయ్య.

యెర్రాడు పళ్లుబిగించి హుఁమ్మన్నాడు. తన మంత్రం పారిందిగందా అని మోసయ్య సంతోషించాడు.

వొకనాడు ముత్యాలమ్మగుడివద్ద యెర్రోడూ యింకా పదిమందిగ్రామస్తులూ కూచునివున్నారు. ఆ సమయాన నల్లాడు యెక్కడనుంచో గబగబా వచ్చి యెర్రాడి జుట్టు పట్టుకొని అటూయిటూ వూపాడు. యెర్రాడుగూడా లేచి నల్లాడిజుట్టు పట్టుకొన్నాడు. యిదంతా యేమిటా అని అక్కడివారు కొంతసేపు నోళ్లుతెరుచుకొని చూసి, తర్వాత ఆ యిద్దర్నీ విడిపించారు. సంగతేమిటని అడిగారు.

"నేను నల్లకుక్కనంట! యీడు అంతఅందంగా యేడిశాడు గామాలు. యీడు యెర్రకుక్కగాదూ?" అని నల్లాడు యెగరొప్పుతూ దిగరొప్పుతూ చెప్పాడు.

యెర్రాడుగూడా నల్లాడు తనని యెర్రికుక్క అన్నాడని చెప్పాడు ఆమీద ఆయిద్దరూ మళ్ళీ వాదం పెంచుకున్నారు.

ఈ యిద్దరూ యిదివరకి చాలా అనుబోందికగా వుండేవాళ్లు అందుచేత వూళ్లో చాలామందికి కన్నెర్రగా వుండేది. కాబట్టి యిప్పుడు యీయిద్దరూ గుద్దులాడుకోటం చూసి అక్కడున్న పదిమందిలోనూ తొమ్మిదిమంది చాలా సంతోషించారు. ఒక్కడుమాత్రం సంతోషించలేదు. ఆయన వొక ముసలాయన.

ఆ ముసలాయన, "అయితే యిప్పుడు యేంచెయ్యమంటార్రా?" అని ఆ యిద్దర్నీ అడిగాడు.

"యేమీలేదు. నేను నల్లకుక్కనే; వాడు యెర్ర కుక్కే. మరి మా యిద్దర్లో గొప్పవాడు యెవరో మీరే తేల్చి చెప్పండి" అన్నాడు నల్లాడు.

అందుకా ముసలాయన పకాలున నవ్వి, "మీ సంగతి ఆ త్రిమూర్తులు తెల్చాల్సిందే!" నన్నాడు.

"యెందుకని?" అని అడిగాడు నల్లాడు.

"యెందుకంటావా? త్రిమూర్తులలోనూ నలుపు యెరుపు భేదా లున్నయ్యి. విష్ణుమూర్తి నల్లాడు. బ్రిహ్మ యెర్రాడు. శంకరుడు తెల్లాడు. అందువల్ల పోయి వాళ్ళనే అడగండి" అన్నాడు ముసలాయన.

అంతకుముందే అక్కడికి ఒక నామాలాయనా, ఒక లింగధారీ, ఒక వైదీకుడూ కూడా వచ్చారు. వారు ముసలాడు చెప్పిన చివరిమాటలు విన్నారు.

విని అందులో వైష్ణవుడు, "అయితే తాతా, త్రిమూర్తుల్లో యెవరు గొప్ప అంటావ్?" అనడిగాడు.

"అయితే నీ వుద్దేశ్యం విష్ణువు గొప్పని చెప్పమనా?" అని శైవుడు అందుకొన్నాడు.

ఆమీద వైష్ణవుడు "నావుద్దేశ్యం సరే నీ వుద్దేశ్యమేమిటి? శంకరుడు గొప్పాడనా?" అని యెదురుఅడిగాడు.

"ఆఁ, తప్పకుండా శంకరుడే గొప్పవాడు."

"కాదు, విష్ణువే గొప్పవాడు."

అని ఆ యిద్దరూ రెట్టించుకొంటూ వుంటే "విష్ణువు కంటే, శంకరుడికంటే గూడా బ్రహ్మ గొప్పవాడు!" అని వైదికుడన్నాడు.

యిట్లా చూస్తుండగానే ఆ వాదం ముదిరి శిగపట్ల గోత్రంవరకు వచ్చింది. యీ గలాటాలో వైష్ణవుకిపంగ నామాలు కసికొద్దీ నాలికతో నాకివేశాడు శైవుడు శైవుడి అడ్డబొట్లు చెరిపేశాడు వైష్ణవుడు యీ యిద్దరూ గలిసి వైదికుణ్ని పట్టుకుని పిలక లంకించుకొని వంగదీసి నాలుగు గుద్దులువేశారు.

అప్పుడు ఆ ముసలాడు ఆ ముగ్గుర్ని వదిలించి, "ఆ సంగతి తేల్చుకోటానికే మన నల్లాడు, యెర్రాడు వెళ్తున్నారుగందా! వాళ్ళు వచ్చేదాకా ఆగండి" అన్నాడు.

ఆ మాట మీద అందరూ సర్దుకున్నారు.

ఆ మర్నాడే నలుపు గొప్పో యెరుపు గొప్పో తేల్చుకొనిరావటంకోసం నల్లాడూ, యెర్రాడూ త్రిమూర్తులవద్దకి బయలుదేరారు.

త్రిమూర్తులు ముగ్గురు ఒకేచోట—విష్ణులోకంలో--వున్నారు. లక్ష్మీదేవీ, సరస్వతీ, పార్వతులు మత్రం యెక్కడికి పోయారో యేమో అక్కడ లేరు.

మనవాళ్ళు వెళ్ళేసరికి త్రిమూర్తులు కబురు చెప్పకుంటూ కులాసాగా వున్నారు. మనవాళ్ళు వారిముందుకు పోయి నమస్కారంచేసి నుంచున్నారు.

"యేంపనిమీదొచ్చారు" అని త్రిమూర్తులు అడిగి మళ్ళీ అన్నారుగందా — "యిదుగో, వరాలు యేమన్నా యిస్తామని వచ్చారేమో! వరాలుమాత్రం యివ్వం. యిచ్చి యిచ్చి మా తాడుతెగింది. కనక అవిమాత్రం అడగొద్దు." అన్నారు.

"వరంకోసం రాలేదు స్వాముల్లారా" అని నల్లాడు సంగతంతా చెప్పి, "నల్లాడు గొప్పో, ఎర్రాడు గొప్పో తేల్చిచెప్పండి" అని అడిగాడు.

అది వినగానే అంతకుముందు సంతోషంగావున్న త్రిమూర్తులముఖాలు నల్లబడినయ్యి. ఒకరికొకరు దూరంగా జరిగి కూచున్నారు యేంచెప్పాలో తోచక.

అదే సమయానికి తంబురమీటుకొంటూ నారదుడు అక్కడికొచ్చాడు. నారదుడు రాగానే త్రిమూర్తులు యీ సంగతి అతనితో చెప్పి తీర్పు యివ్వమన్నారు.

నారదు డెటువంటివాడో మీరు యెరుగుదురుగా! అసలే తగాదాలూ తంత్రాలూ పెట్టే తంపులమారి. ఆ రోజున అతనికి కలహభోజనం యేమీ దొరకలేదు. యెట్లాగా అని ఆలోచిస్తూ యిక్కడకొచ్చేసరికి మంచి అవకాశం దొరికింది. యింకేం! తనరొట్టె విరిగి నేతిలో పడిందనుకున్నాడు. అందువల్ల యీ త్రిమూర్తులకి యెట్లాగైనా తగూపెట్టి తన ఆకలితీర్చుకోవాలని యేమన్నాడంటే-

''మహానుభావులారా! తమరు భూత, వర్తమాన భవిష్యత్తులు యెరిగిన మహాత్ములు తమకు తెలియనిది యేమున్నది? అయినా అడిగారుగాబట్టి చెప్పుతున్నాను. నావుదేశ్యంలో నల్లవాడే గొప్పవాడు! అన్నాడు.

ఆమాటకి బ్రహ్మకి తగలేసుకొచ్చింది. విష్ణువు నల్లవాడు. కనక నల్లనివాడు గొప్పవాడంటే విష్ణువు గొప్పవాడని చెప్పినట్లేగా అర్థం? యెర్రటివాడూ, సృష్టి

కర్తాఅయిన తాను యిక్కడవుండగా, వెధవ నల్లబొగ్గుకి మల్లే వుండే విష్ణువు గొప్పవాడా?

మంకిపడుతూ ఆవిధంగా అనుకొని, "ఓయీ నారదా! నువ్వుచెప్పేది సర్వాబద్ధం. నల్లాడు గొప్పఅంటే విష్ణువు గొప్పఅన్నట్లేగా? అదెట్లాగు? యీ మహావిశ్వమంతా సృష్టించింది నేను. అట్లాంటిది నేను గొప్పగాక, విష్ణువు గొప్పవాడా?" అని బ్రహ్మ అన్నాడు.

"దాంతో విష్ణువుకి మండు కొచ్చింది."

"యేం? నారదుకిమీదికి ఒంటికాలిమీదపోతున్నావే? నువ్వు ఈ మహావిశ్వాన్ని సృష్టిజేస్తే, నేను నిన్ను పుట్టించాను. కనక నేనే గొప్ప" అన్నాడు విష్ణువు.

దా: మీద శంకరుడికి కోపమొచ్చింది. అంతవరదాకా అతడు తటస్తంగా వుందామనుకొన్నాడు. కాని, తన ప్రతిష్ట గంగపాలయ్యేట్లున్నది. అందువల్ల శివుడు కలగజేసికొని, "మీయిద్దరికంటే తెలుపు నేను. అంతేగాక మీ సృష్టిని లయంచేసేది నేను. కనక నేనే గొప్ప." అన్నాడు.

ఆ సమయానికి అక్కడికి త్రిమూర్తుల భార్యలైన లక్ష్మి, సరస్వతి, పార్వతి వచ్చారు. సంగతంతా విన్నారు.

సరస్వతిని చూసి, విష్ణువు బ్రహ్మతో అన్నాడుగందా—"ఓ బ్రహ్మ! సరస్వతి నీ కూతురు. అట్లాంటి

కూతుర్ని నువ్వు పెళ్ళిచేసుకొన్నావు ఛీ, అట్లాంటి నువ్వా గొప్ప?''

అప్పుడు సరస్వతి అందుకొని ''నువ్వు గొప్పా? నువ్వు గొల్లని కాశావు. గొల్లపిల్లల్తో గడిపావు. సిగ్గన్నా లేదు!'' అన్నది.

అందుమీద లక్ష్మీదేవి అందుకొని, ''యేమిటే నోరు మహపారేసుకొంటున్నావూ? నామొగుడు గొల్లకాపరి అయితే నీమొగుడు ఆవు అవతారంయెత్తలా? యెవరూ గొప్ప యిప్పుడు? గొల్లకాపరా? గోవా?'' అని అన్నది.

''యేడిసినట్లేవున్నది మీ వాదం మా ఆయన మీ అయన్లకంటే చాలా గొప్పే. తలుచుకుంటే మాడ్చే స్తాడు?' అన్నది పార్వతి. ''సిగ్గన్నాలేదేమే సింగి! మీ ఆయన గొప్పా? శ్మశానాల్లో తిరిగినందుకా? కల్లుతాగి నందుకా? మనుషులపుర్రెలు మెడలోవేసుకొన్నందుకా? తలనిండా మెడినిండా పాములవాడికిమల్లే పాములు వేళ్ళా దేసుకొన్నందుకా? ఆడదాన్ని గంగని నెత్తిమీదయెక్కించు కొని మోస్తున్నందుకా?'' అని పార్వతిని లక్ష్మి, సరస్వ తులు ఝూడించి అడిగారు.

దానిమీద శివుడికి కోపంవచ్చి శూలంయెత్తాడు విష్ణువు చక్రం యెత్తాడు. బ్రహ్మ గోచీబిగించాడు.

యిదంతా చూసి నారదుడికి భయమేసింది. యెందు కంటే త్రిమూర్తులు కలహిస్తే యింకా లోకాలేమివుంటయ్యి?

అందువల్ల త్రిమూర్తుల్ని ముగ్గుర్ని ఆగమని అడ్డు వచ్చి ఆపి నారదుడు ఏమన్నాడంటే—"మహాత్ములారా! యిది మీకు తగదు దీనికంతకూ కారణం వేరే వున్నది' అదేమిటంటే మోసయ్యఅనే వొంభూస్వామి భూలోకంలో వున్నాడు. వాడికి యీ యిద్దరూ కొంతడబ్బు యివ్వాలి. బీదవాళ్ళవటంవల్ల యివ్వటంలేదు. అంతేగాక ఆమోసయ్య భూమిని యీ యిద్దరూ కౌలుకిచేస్తున్నారు. కాని యెక్కువ కౌలుమాత్రం యిచ్చేటట్లులేరు. అందువల్ల వీరిఐకమత్యం చెడగొట్టి, వీరిలోవీరికి పౌరుషాలు పుట్టించితే తనకు లాభసాటిగా వుంటుందని మోసయ్య యీ యిద్దరికీ నలుపు తెలుపు అనే రంగుభేదంమీద తగువు బెట్టాడు. యింకేం! యీ యిద్దరూ వాదులాడుకొని మీ దగ్గర కొచ్చారు. యీ సంగతంతా మీరు మీ దివ్యదృష్టితో చూసి, వారిపోట్లాట ఆపేదిపోయి, మీరు మీ శక్తినే మరచి పోయి మామూలుమనుష్యులకిమల్లే గుద్దులాటకి దిగారు. యిదిపనికిరాదు. తలలుబోడివైతే తలపులు బోడివౌతయ్యా. రంగులో యేమున్నది? నిజానికి విష్ణువు నలుపే; బ్రహ్మ యెరుపే. అయితే మీ హృదయాలుగూడా ఆ రంగులో వున్నయ్యా? యిక్కడ హృదయం ప్రధానంగాని, శరీరపు

రంగు ప్రధానంగాదు. బుద్ధి ప్రధానంగాని, అందం ప్రధానంగాదు. కోకిల నలుపే; కాని దాని కంఠం యెంత తియ్యగా వుంటుంది?" అని చెప్పి నారదుడు నల్లాడివైపూ, యెర్రాడివైపూ తిరిగి—

"యిదిగోనయ్యా, యిప్పుడు అర్థమైందా మీకు? రంగు గులాబీరంగువున్నా, గుణం కోతిదైతే యేంప్రయోజనం? అందువల్ల యిక యీ విషయంమీద తగువాడకండి. మోసయ్య మోసం గ్రహించి బ్రతకండి" అన్నాడు.

సరే బాబూ అని నల్లాడూ, యెర్రాడూ నారదుడికి నమస్కరించి, త్రిమూర్తులకిగూడా దణ్ణంపెట్టి యిండ్లకి బైలుదేరారు వెళ్ళుతూవెళ్ళుతూ ఆ యిద్దరూ వొక చిన్న వుపాయం ఆలోచించుకొని, సరాసరి మోసయ్యయింటికి వెళ్ళారు.

మోసయ్య ఆ యిద్దరికీ యెంతో ఆప్యాయంగా మర్యాదచేసి, "మీరు త్రిమూర్తులదగ్గ కెళ్ళారట. మీయిద్దర్లో యెవరుగొప్పఅని చెప్పారు?" అని అడిగాడు. యెందుకంటే దోవలో వచ్చేప్పుడు యీయిద్దరూ వొకవేళ రాజీ పడివుంటే, యీమాటతో మళ్ళీ వాళ్ళు నే గొప్పంటే నే గొప్పని కలహించుకొంటారనిమోసయ్యఅనుకున్నాడు.

అందుకు వా రేమన్నారంటే—"నీకంటే మేమిద్దరమూ గొప్పేనని త్రిమూర్తులు చెప్పారు. యెందుకనంటే

మేము నల్లకుక్కా, యెర్రకుక్కా అయితే నువ్వు జిత్తులమారినక్కవి. నక్కనివేటాడేది కుక్కలే. అందువల్ల నక్కవైన నీకంటే కుక్కలమైన మేమే గొప్ప!" అన్నారు ఒక్కమాటగా.

దాంతో మోసయ్యగుండెలో కొండరాయి పడింది. తనమోసం గ్రహించారని తెల్సికొన్నాడు. తెలిసికొని, "వారే, అయ్యిందేమో అయిపోయింది. మరి నా డబ్బు సంగతి?" అని అడిగాడు.

"మా తాతలు స్వర్గలోకంలో మాకు కనపడి నిన్ను రమ్మన్నారు. మేము నీకుయివ్వాల్సినఋణం తీర్చేస్తారట! పోయితెచ్చుకో" అని ఆ యిద్దరూ అన్నారు.

"మరి రెండుసంవత్సరాలనుంచి యివ్వాల్సినమిగతా గింజలమాటేమిటి?" అని అడిగాడు మోసయ్య.

"అసలు భూమి నీకువుండేది వొకటి చూసుకో ముందు." అన్నారు ఆ యిద్దరూ.


"యెందుకనీ?" అన్నాడు మోసయ్య.

"మాబోటి గొప్పవారికిందే భూమివుండాలిగాని నీబోటి మోసగాళ్ళకింద గాదు." అన్నా రిద్దరూ.

దాంతో మోసయ్య నోరు వెళ్ళబెట్టాడు.

# క్షేత్రరక్షకం దేముళ్లు

(పదోనాటిరాత్రి అవ్వచెప్పిన కథ.)



నేను ఊరూరంతా తిరిగి సాయంత్రం అయ్యేసరికి అవ్వయింటికొచ్చి, యిస్సురంటూ కూచుని, ''దేముడికి గూడా జాలిలేదుగదా అవ్వా!'' అన్నాను.

''అదేమిటి నాయనా?'' అనడిగింది అవ్వ.

''ఆఁ, యేమీలేదు. దేశంలో యింతమంది నిరుపేదలు వుంటే ప్రభుత్వం దయచూపకపోతేమానె, దేముడన్నా దయతలచగూడదా!'' అన్నాను.

"హోరి నా పిచ్చివానుమడా! యీకాలంలో కొత్త రకందేముళ్లు వున్నారు. పాతదేముళ్ళకంటే వీళ్ళే శక్తి గలాళ్ళు. మరి మన పిచ్చిజనం యేదేముళ్ళకి మొక్కుతున్నారో!" అన్న దవ్వ.

"అవ్వా, నువ్వుచెప్పేది విచిత్రంగావున్నదే! అదేమిటో కాస్త వివరంగా చెప్పాలిసుమా!" అన్నాను.

"అట్లాగే. ఆనక్కవొకకథ చెప్తతాను. అదివింటే నీకు అంతా అర్ధమవుతుంది." అన్నది అవ్వ.

ఆరాత్రికి అందరూ చేరినాక, వినమంటూ అవ్వ తన కథ ప్రారంభించింది:

నాయనా, కొంతకాలంక్రింపట వొకవూళ్ళో కుటిలయ్య అనే వొకభూస్వామీ, లోకయ్య అనే సామాన్య రైతూ వుండేవాళ్లు. వుంటే యేంజరిగిందంటే కుటిలయ్య తనకి యెంత గొప్పఆస్తి వున్నప్పటికీ—మహాభక్తుడు. దినానికివుండే యిరవై నాలుగ్గంటల్లోనూ ఆతడు దేముణ్ణి తలుచుకోని నిమిషం వుండేదిగాదు. యెప్పుడూదైవస్మరణే. సంవత్సరంపొడుగూతా హరికథొ యేదోవొకటి చెప్పిస్తూండేవాడు. లేదా, పురాణకాలక్షేపం చేయించేవాడు.

ఇక లోకయ్యగూడా భక్తుడేనని చెప్పాలి. పగలంతా చాకిరీచేసినా బద్ధకంతో నడుంవాల్చకుండా కుటిలయ్య చెప్పించేహరికథకో, పురాణ కాలక్షేపానికో

వెళ్ళేవాడు. భగవంతుణ్ణి తలుచుకోందే నిద్రపోయేవాడు గాదు; హరేరామ హరేరామ అనందే నిద్రలేచేవాడుగాదు.

సరే, అట్లాన్నంటే యేంజరిగిందంటే – కుటిలయ్య పెద్దభూస్వామి అని చెప్పానుగదూ! అంత పెద్దభూస్వామి అవటంవల్ల ఆ వూరివాళ్ళకి చాలా గొప్పగా వుండేది. పొరుగూరివాళ్ళతో యెవరితోనన్నా వాదంవస్తే 'మావూళ్లో చూడండి, మీవూళ్లో ఫలానా భూస్వామికంటే మావూళ్లో భూస్వామి కుటిలయ్యకి పెద్దమేడా, పెద్ద ఆస్తీవున్నయ్యి. ఆఖరికి మీభూస్వామికంటే మాభూస్వామి ఆజానుబాహుడుగూడాను.' అని ఆవూరివాళ్లు గొప్పగా చెప్పుకొనేవాళ్లు. యిక కుటిలయ్యచుట్టాలసంగతి చెప్పనే అక్కర్లేదు. యే మాటలసందర్భానో 'కుటిలయ్య మా అమ్మమ్మ పెదబావమనుమడే' ననో, ''మా చినతాతవదినల్లుడు'' అనో ఆ చుట్టాలు చెప్పకుండా వదిలిపెట్టేవాళ్లు గాదు.

చుట్టామూ, మహాభక్తుడూ, పెద్దభూస్వామీ అవటం వల్ల చాలామంది కుటిలయ్యచుట్టాలు వడ్డీ యేమీ లేకుండా తమడబ్బుని అతనివద్ద దాచుకునేవాళ్లు. ఆ డబ్బుని వూరికేనే వుంచటమెందుకని నూటికి రెండురూపాయలవడ్డీకి తక్కువగాకుండా కుటిలయ్య యెవరికైనా అప్పుగాయిచ్చుకొనేవాడు.

సరే. యిక లోకయ్యసంగతి: లోకయ్యగూడా భక్తుడేనని చెప్పానుగా. కాని, బీదవాడు. అతనిదగ్గిర బంధువులకిగూడా ఫలానాలోకయ్య మాచుట్టమని చెప్పకోటానికి సిగ్గుగా లజ్జగా వుండేది. అందువల్ల లోకయ్యపేరు చెప్పకొన్నవాడేలేడు.

సరే తరవాత యేం జరిగిందంటే—లోకయ్య శరీరకష్టంమీద మూడువేల రూపాయలు సంపాదిచ్చాడు. ఆ డబ్బుని యెవరికన్నా వడ్డీకిద్దామంటే అతనికి భయం వేసింది. యేమో, వెధవలోకం, వెధవకాలం! యీకాలంలో యెవర్నీ నమ్మటానికి వీల్లేకుండా వున్నది. ప్రతివాడూ పైకిబాగానే కనపడతాడు; లోపలమాత్రం విషం!

అందువల్ల లోకయ్య యెందుకైనా మంచిదని ఆ డబ్బుని తీసికెళ్లి కుటిలయ్యవద్ద దాచుకున్నాడు.

అట్లా కొంతకాలం జరిగింది. జరగ్గాజరగ్గా ఆ డబ్బుయే భూమికొనటానికో దేనికో లోకయ్యకి అవుసరమయ్యింది. అయ్యి వొకనాడు కుటిలయ్యయింటి కెళ్ళి, "యేమండీ, డబ్బు అవుసరమయ్యింది. ఆ డబ్బు యిప్పించండి," అన్నాడు లోకయ్య.

ఈమాట వినగా కుటిలయ్యకి ఆశ్చర్యమేసింది. ఆశ్చర్యమేసి, "యే డబ్బురా?" అని అడిగాడు.

"అదేనండి, నేను మీకు దాచివుంచమని యిచ్చిన మూడు వేలు!" అన్నాడు లోకయ్య.

ఈసారి కుటిలయ్యకి మరీ ఆశ్చర్యమేసింది.

"ఏరా, నువ్వు నాకు మూడు వేలు యిచ్చావా!" అన్నాడు.

"అదేంటి అట్లా అంటారు? నాచేతులతోనేగదండీ నేను యిచ్చిందీ!" అన్నాడు లోకయ్య.

"ఛా, యిక వూరుకోరా, యెవరన్నా నవ్విపోతారూ! నాకు యింతఆస్తి వుంటే నీ డబ్బు నాకు కావాలా?" అన్నాడు కుటిలయ్య.

"అమ్మతోడుగదండి. నా పిల్లలమీద వొట్టు. యేవొట్టుబడితే ఆవొట్టు" అన్నాడు లోకయ్య.

"ఛా, ఛా, యిక సరిపెట్టు. దేముడుతోడు. నీడబ్బు నేనెరగనోయ్. పొరపాటున యెవరికన్నా యిచ్చి, నా కిచ్చావనుకొన్నావేమో! బాగా ఆలోచించుకో" అన్నాడు కుటిలయ్య.

అట్లా లోకయ్య యెంతఅడిగినా లాభంలేకపోయింది. ఆపర్నే దేముడా అంటూ నెత్తిమీద గుడ్డేసుకొని వచ్చినదారినే యింటికి వెళ్లాడు.

ఆమీద యేంజరిగిందంటే: లోకయ్యకి ఒక చుట్టం వున్నాడు. అతడిపేరు అవకాశయ్య.

అప్పుడు సలహాకోసం లోకయ్యా వెంటనే అవకాశయ్యాయింటి కెళ్ళాడు. సంగతంతా చెప్పాడు. అసలంతకుముందు యేమయ్యిందంటే : అవకాశయ్యా వొకమాదిరిగా బాగా వున్నవాడే. కాని, ఒకనా డెందుకో అవసరమొచ్చి కుటిలయ్యాయింటికెళ్లి పది వేలరూపాయలు అప్పిమ్మని అడిగాడు. అవకాశయ్యా కలవాడేనన్న నమ్మకంతో కుటిలయ్యా పది వేలూ యిచ్చి నోటురాయించి పంపమన్నాడు.

కాని, అప్పట్నించి అవకాశయ్యా ఆ నోటురాయించి పంపనే లేదు కుటిలయ్యా అడిగితే, "యెందుకండీ యీ భాగ్యానికి నోటూ? నే నెప్పుడూ వేలిముద్ర వెయ్యలేదు. అసలు, పదిరోజుల్లో యిచ్చేస్తాగా!" అంటూవచ్చాడు.

కాని, సందుజిక్కితే ఆడబ్బుమాత్రం యెట్లాగోట్లా మింగివెయ్యాలని అవకాశయ్యా కాచుకొనికూచున్నాడు. అయినా, నమ్మకద్రోహం చెయ్యటానికిమాత్రం ప్రాణం ఒప్పటంలేదు. కాని, యెప్పుడైతే లోకయ్యాని చెసిన మోసం విన్నాడో, అప్పుడిక మోసగాణ్ణిమోసగించటంలో తప్పు లేదనుకొన్నాడు.

అనుకొని యేమన్నాడంటే-'యిదుగో లోకయ్యా నువ్వేమీ భయపడమాక. నాదగ్గిర కుటిలయ్యా డబ్బు పదివేలున్నది. వాడు నిన్ను మోసంజేశాడు గాబట్టి యిక

నేను ఆ పదివేలూ యిస్తాను. ఆ డబ్బులో మూడు వేలూ నీ కిస్తాను. అయితే వొక్క మాట. వాడు దావా వెయ్య వచ్చు. దావాలో నేను గెలిస్తేమాత్రమే యిస్తాను.

"నా కా డబ్బు వద్దనే వద్దు నాడబ్బే నాకు గావాలి." అన్నాడు లోకయ్య.

కొంతకాలానికి లోకయ్య కుటిలయ్యమీద దావా వెయ్యటానికి సాక్షులెవరన్నా దొరుకుతారేమోనని ప్రయత్నించాడు. నిజానికి ఆనాడు తాను డబ్బుయిచ్చేప్పుడు కరణం, మున్సబులు కుటిలయ్యదగ్గిరే వున్నారు. కాని, సాక్ష్యానికి రమ్మంటే వారు రామన్నారు. దొంగసాక్ష్యం తీసుకెళ్ళటానికి లోకయ్యకి యిష్టంలేదు. నిజానికి అవ కాశయ్య తాను సాక్ష్యం చెప్పుతానన్నాడుగూడాను. అయినా వద్దన్నాడు లోకయ్య.

యిక తనకు దిక్కెవ్వరని లోకయ్య వొకనాడు వొక పురాణపంతులుతో చెప్పుకొన్నాడు.

అంటే అప్పుడు ఆ పంతులు యేమన్నాడంటే—
"వొరే పిచ్చివాడా! దిక్కులేనివాడికి దేవుడేదిక్కురా!" అన్నాడు.

సరేనని లోకయ్య వొకనాడు దేముడికి కొబ్బరి కాయగొట్టి దణ్ణంపెట్టి, కుటిలయ్యమీద కోర్టులో దావా పడేశాడు. కుటిలయ్యకూడా—భాగా వున్నవాడు గాబట్టి-

దేముడికి పదికొబ్బరికాయలు గొట్టి అవకాశయ్యమీద కోర్టులో దావా వేశాడు. యిందులో వొక్క అవకాశయ్య మాత్రం యే దేముడికీ మొక్కుకోలేదు.

సరే, కొన్నిసంవత్సరాలపాటు కోర్టు ట్టూ వాయిదాలకి తిరిగినాక, బోలెడంత బ్బు ఖర్చుఅయినాక తీర్పులు యిచ్చారు న్యాయమూర్తులు.

కుటిలయ్య వేసినదావాలో అవకాశయ్య గెల్చాడు. లోకయ్య వేసినదావాలో కుటిలయ్యే గెల్చాడు.

అప్పుడు కుటిలయ్యకి దేముడుమీద చాలా కోపమొచ్చింది. తను మహాభక్తుడయ్యె. నిత్యమూ దైవనామస్మరణ చేస్తాడయ్యె! అట్లాంటిది. దేముడు తనకి అన్యాయంచేస్తాడూ !

అని అనుకొని దేముడిదగ్గరకెళ్ళి నిగ్గదీసి అడగటం కోసం ఆమర్నాడు కుటిలయ్య దేముడివద్దకు బయలుదేరి వెళ్ళాడు.

అక్కడికివెళ్ళి చూస్తే దేముడికి కాళ్ళూచేతులూ లేవు. వొట్టి మొండెంమాత్రం వున్నది.

అప్పుడు కుటిలయ్య "యేమండి, యేపొద్దూ మిమ్మల్ని నమ్ముకొనివున్నానుగందా? నన్ను యింత పచి మోసంజెయ్యటం మీకు న్యాయమేనా?" అని దణ్ణం కూడా పెట్టకుండా అడిగాడు.

"భక్తుడా! శాంతించు. సంగతేమిటో చెప్పు" అన్నాడు దేముడు.

దానిమీద కుటిలయ్య కోపమంతా దిగమింగుకొని, జరిగినసంగతంతా చెప్పాడు.

"అయితే నువ్వు గట్టిగా నాకే మొక్కినావా?" అనడిగాడు దేముడు.

"ఆఁ, గట్టిగా మీకే!" నన్నాడు కుటిలయ్య.

అయితే యిటు జూడు. నా అవతారం చూడు! నువ్వు చాలా పొరపాటు చేశావు! కాళ్ళూచేతులూలేని పాత దేముడికి మొక్కావు. మీ భూలోకంలో కొత్తరకం దేముళ్లు వెలిశారు. వాళ్ళు వెలిసినప్పట్నుంచీ నాబోటి పాత దేముళ్ళపని యమలోకంగావున్నది. మాకు మొక్కేవాళ్లే తక్కువ. ఆ మొక్కేవాళ్ళయినా బీదవాళ్ళు. యేదో రెండు పువ్వులు అక్కడపెట్టి మొక్కుతున్నారు. మేము పువ్వులు తింటామా? మాకు తిండిలేక నానాబాధాపడుతున్నాం. నాకు యీమధ్య కుష్ఠరోగమొచ్చింది. చూసేదిక్కైనా లేకపోయారు. అన్నంలేదు. ఆకలి దహిస్తోంది. భార్య నన్ను విడిచిపోయింది. యెవళ్లూ నగలు మొక్కటం లేదు. ధనరాసులు లేనేలేవు. యిక నెత్తిమీద బొచ్చు మాత్రం తేరగావున్నదని ప్రతివాడూ ఆబొచ్చుని మొక్కుకొంటున్నాడు. దేముళ్ళం బొచ్చు తిని బతుకుతామా?

అందుకని నా భార్య నన్ను వదిలేసిపోయింది. నేను వొక్కణ్ణి. యేడాది కొకసారి యే నీలాంటిభక్తుడో వొక కొబ్బరికాయ కొడితే అది తిని బతుకుతున్నాను. చూసే దిక్కూ లేదు. పలికేదిక్కూ లేదు. యిదివరకి మాకు యిచ్చే కానుకలన్నీ మీ నరులు భూలోకంలో వెలిసిన కొత్తరకందేముళ్ళకే యిస్తున్నారు. అట్లాంటిది, కుష్ఠు రోగిని నమ్ముకుంటే నీ కేసు గెలుస్తుందా?'' అన్నాడు దేముడు.

''అయితే తమరు కొత్తరకందేముళ్ళన్నారే వా ళ్లెవళ్ళో చెప్పుతారా స్వామీ?'' అని అడిగాడు కుటిలయ్య.

''భక్తుడా! ఆ దేముళ్ళని నువ్వు యెరగనేయెర గవా! తప్పకుండా యెరిగేవుంటావు. కాని, ఆ దేముళ్ళకి కానుకలు చాలాయెక్కువగా యివ్వాలిగాబట్టీ, నాకైతే పది కొబ్బరికాయల్తో సరిపోతుందిగాబట్టీ, నువ్వునాకు మొక్కు కొనివుంటావు. సరే, యేదైతేయేంలే; చెప్పేది విను. భూలోకంలో లంచాలదేముడు అనే వొక గొప్పదేముడు వున్నాడు. అతనికి లోబడి యింకా చిల్లరమల్లర దేముళ్లు శానామంది వున్నారు. పర్మిట్లదేముడు, లైసెన్సులదేముడు, మంత్రిపదవీ అనుగ్రహదేముడు — యిట్లా సవాలక్షమంది బుల్లిబుల్లిదేముళ్ళు వున్నారు. అయితే వీళ్ళందరికంటే లంచాలదేముడే సర్వశక్తిమంతుడు. ముందు లంచాల

దేముడికి బాగామొక్కుంటే యీ చిన్నిచిన్నిదేముళ్ళు పలకరు. అయితే యీ లంచాలదేముడు వొక కొత్తరకం. యింత ముడుపుచెల్లిస్తేగాని నువ్వనుకొన్నది జరగదు అని ఖచ్చితంగా మొహమాటంలేకుండా చెప్పేస్తాడు. మేముగాదు మీరిచ్చిన పువ్వో పడకో పుచ్చుకొని మీరు కోరినట్లా చెయ్యటానికి! తెల్సిందా? అందువల్ల నువ్వు ఆ లంచాలదేముడికి మొక్కుకుంటేనే నీ పనులన్నీ సక్రమంగా జరుగుతయ్యి. అంతేగాని, నాబోటి కాళ్ళూ చేతులు లేని కుంటిదేముళ్ళకి మొక్కితే యీకాలంలో పనులు జరగవు. యికనన్నా ఆపని చెయ్యి. అసలు యీ దేముళ్లని భూలోకంలో వెలిపించచేసిందిగూడా మీబోటి ధనికులేలే!'' అన్నాడు దేముడు.

ఆపర్నే కుటిలయ్య యేమన్నాడంటే....'సరే, జరిగిందేమో జరిగిపోయింది. నేను పైకోర్టుకి అప్పీలు చేసుకొంటాను. ఆ కోర్టులోనన్నా నేను గెలిచేట్లుచెయ్యండి స్వామీ!'' అన్నాడు.

"హోరి పిచ్చివాడా! నీకు చెప్పనేచెప్పితినే. నావల్ల యేమీ గాదని; యింకా యెందుకు అడుగుతావు? నీ పని గావాలంటే పోయి లంచాలదేముడికి మొక్కుకోఅన్నాడు.'' దేముడు.

"అట్లాగాదు. మీరు వరం యివ్వకపోతే మీవద్దే నా తల బద్దలుకొట్టుకొని చస్తాను" అన్నాడు కుటిలయ్య.

"భక్తుడా! ఆపనిమాత్రం చెయ్యకపోక! యెందుకంటే నువ్వు చచ్చిపోతే, నిన్ను తీసికెళ్ళి పారేసేదిక్కూ గూడా లేదు. నేను కాలూ చెయ్యీ లేని కరామొండినని చూస్తున్నావుగా!" అన్నాడు దేముడు.

యింతలో అక్కడికి లోకయ్యగూడా వచ్చాడు. యిది మీకు తగునా అని దేముణ్ణి అడిగాడు.

దేముడు తనసంగతంతా చెప్పాడు. పోయి భూలోకంలోని లంచాలదేముడికి మొక్కుకోమన్నాడు దేముడు.

యికలాభంలేదని కుటిలయ్య లేచి వెళ్ళబోతూంటే "యిదిగో కొన్ని సంవత్సరాల మట్టి పస్తుంటున్నాను. యేమన్నా కాస్తడబ్బుయిచ్చిపో, భక్తుడా! యెవరిచేతనన్నా ఇంత తిండి తెప్పించుకుంటాను." అన్నాడు దేముడు.

అప్పుడు కుటిలయ్య యేమన్నాడంటే-"నీకా? నీకు గుడ్డిగవ్వకూడా ఇవ్వను. ఇదివరకి ఇచ్చిందేచాలు. మాకు లంచాలదేముడుండగా ఇంకా మధ్యలో నీపీడగూడా యెందుకు నాకు?" అని తూస్కరించి వెళ్ళిపోయాడు.

కాని, లోకయ్యమాత్రం తనవద్ద బత్తెఖర్చులకి తెచ్చుకొన్న చిల్లరడబ్బులుంటే అవి దేముడికి యిచ్చి, ఓ దణ్ణంపెట్టి వెళ్ళిపోయాడు.

అని చెప్పి "ఇప్పుడు తెలిసిందా నాయనా, కొత్త దేముళ్లంటే" అని అవ్వ నడుంవాల్చింది.

అందుకనే గ్రామాలు కొత్తదేముళ్ళ పోటీకి నిలవలేక పాతదేముళ్లకు నైవేద్యాలు లేక, గుడులన్నీ పాడుబడి పోతున్నా" యన్నాడు నాప్రక్కనున్న ఓ రైతు ఆవులిస్తూ.

---

## కుమతి : సుమతి

(పదకొండోనాటి రాత్రి అవ్వ చెప్పిన కథ.)

అవ్వ గొంతుసవరించుకొని, కథ మొదలు పెడుతున్నానన్నట్లు, 'ఆఁ' అన్నది. అందరూ గప్‌చిప్‌గావూరుకొన్నారు.

అవ్వ కథ ప్రారంభించింది; నేను వూఁ కొట్టుతున్నాను:

నాయనా, చాలాకాలం క్రిందట, వెనక యెప్పుడో సుమతీ, కుమతీ అని యిద్దరు స్నేహితులు వుండేవాళ్లు, ఆ యిద్దరూ వొకేనాడు వొకే వేళలో, పేదకుటుంబాల్లో పుట్టారు.


వారి తల్లిదండ్రులు యెంత బీదవాళ్లయ్యినప్పటికీ వారినీ, వారితోపాటు తక్కినపిల్లల్నీ గారాబంగా సాకుతూ వచ్చారు. సరే, కాలం జరగ్గా జరగ్గా ఆ యిద్దరూ పెరిగి పెద్దవాళ్లయ్యారు; పెళ్ళీడు కొచ్చారు.

అయితే పెళ్లిళ్లంటే మాటలా మరి! కట్నాలు, కానుకలు, తీరికలు పెరికలు-అన్నిటికీమించి ఆస్తిపాస్తి-యెన్నో గావాలాయె. మరి మనవాళ్లకు చిల్లిగవ్వంతఆస్తి గూడా లేదు; రెక్కలమీద బతికేరకం. అయినా యెట్లాగైతేయేం, నానాతిప్పలూపడి వారితలిదండ్రులు ఆ యిద్దరికీ పెళ్ళిళ్లుచేసి 'హమ్మయ్యా' అనుకొన్నారు.

సరే, అప్పన్నే యేంజరిగిందంటే— "యేరుబడితే మేలురా, కూడివుంటేపోరురా" అన్నట్లు, ఆ యిద్దరూ తమ తమభార్యల్తో యేరింటి కాపురంపెట్టారు యెవరిమానాన వారు బతుకుతున్నారు.

అయితే మరి సంసారమంటూ వొకటియేర్పడినాక పొట్టకోసరం సంపాదించాలిగా? అందుకని సుమతి యేదో యింత రెక్కలకష్టం చేసుకొని బతుకుతున్నాడు. మరి కుమతి అట్లాగాక వ్యాపారంసాగించాడు. అందులో లాభమొచ్చింది. యింకా పెద్దవ్యాపారం చేశాడు. అందులోనూ లాభమే. యిట్లాకాకుమతి పట్టుకున్నదల్లా బంగారమవు

తున్నది. సుమతి యెంత చాకిరిచేసినా పొట్టకికూడా సరి పోవటంలేదు.



అందువల్ల వొకనాడు సుమతిభార్యతనపెనిమిటితో అన్నదిగందా—"యిదుగో చూడండీ, మీరెంత చేసినా మన పొట్టలన్నా సరిగ్గా నిండటంలేదయ్యె. దానికితోడు యింటి నిండా పిల్లలయ్యే కనక నామాట విని, పోయి మీ స్నేహి తుడు కుమతిని కాస్తి సాయంచెయ్యమని అడిగండి." అన్నది.

నిజమే మరి. సుమతీ కుమతులు యిద్దరూ చిన్న నాటినుంచీ మంచి స్నేహితులయ్యె. సుమతి నోరుతెరచి అడగాలేగాని కుమతి కాదనంటాడా!

కాని-స్నేహితుడైతే అప్పుచ్చుగాక - దేబిరించటం సుమతికి యిష్టంలేదు. అయినా మరి తప్పేదేమున్నది.

అందుకని సుమతి వొకనాడు తనస్నేహితుడైన కుమతియింటి కెళ్ళాడు. స్నేహితుణ్ని చూడగానే కుమతి యెంతో సంతోషించాడు. క్షేమసమాచారాలు అడిగాడు. వచ్చినపనేమిటన్నాడు. సుమతి సంగతంతా చెప్పాడు. యేదన్నా సహాయంచెయ్యమని అడిగాడు.

అప్పుడు కుమతి యేమన్నాడంటే__"పిచ్చివాడా, నే నేం సహాయం చెయ్యగలను? నాదగ్గిర యేమున్నది? అంతగా అడిగావు గాబట్టి, కావాల్సిన స్నేహితుడివిగాబట్టి వొకమాట చెప్తున్నా విను. నూటికి మూడురూపాయల వడ్డీకాడికి నాలుగొందలరూపాయలు అప్పయిస్తాను. అవి తీసికెళ్ళి యేదన్నా బేరంచెయ్యి. అంతకంటే నే నేమీ సహాయం చెయ్యలేను. అడిగినవాడికల్లా లేదనకుండా ఆ సహాయం చేస్తూనేవున్నాను" అన్నాడు కుమతి.

అప్పుచెయ్యటమంటే యేమిటో, బేరం అంటే యేమిటో సుమతికి బాగా తెలుసు అందువల్ల రుణం తన కక్కరలేదనిచెప్పి, యెంతో డబ్బు సంపాదించినా యేమీ లేదని అబద్ధమాడిన స్నేహితుణ్ని రోతగించుకుంటూ సుమతి యింటికి చక్కా వెళ్లాడు.

సరే, సుమతి అట్లాగే శరీరకష్టంమీద బతుకుతున్నాడు. కుమతి యిట్లాగే వడ్డీలకిచ్చి, వ్యాపారంలో కిందది మీదా, మీదుది కిందా చేసి, లక్షలఆస్తి సంపాదించుతున్నాడు.

అట్లాగే కాలం జరిగిపోతావున్నది. యిద్దరూ ముసలివాళ్ళయ్యారు. ఇంతలో యిద్దరికీజీవితం ఆఖరయ్యే రోజు వచ్చింది.

వొకనాడు యిద్దరికీ కలరాతగిలింది. యముడు తనభటుల్తోవచ్చి వారి యిళ్ళ ముందు వున్న కొబ్బరిచెట్ల మీద కూచుని, తన పాశాలు వారిప్రాణాలకేసి లాగుతున్నాడు. యిద్దరిభార్యలూ, పిల్లలూ గోడుగోడుమని గోలకెత్తుతున్నారు.

కుమతి తాను చచ్చిపోయేది ఖాయమని తెలిసి నప్పటికీ తనఖజానాపెట్టి తాళంచెవులుమాత్రం తనబొడ్లోనే పెట్టుకొనివున్నాడు; యెవరికీ యివ్వలేదు. యిదంతా చూసి కుమతిపెద్దకొడుకు తనతండ్రికి స్పృహతప్పగానే తండ్రి మీదపడి యేడ్చినట్లు తంతుజేసి, అందరూ యేడ్పుల్లో మునిగివుండగా, మెల్లగా ఆ తాళంచెవుల లాగివేశాడు. యెప్పుడైతే తాళంచెవుల్ని పెద్దకొడుకు లాగివేశాడో, యముడు చప్పున కుమతిప్రాణాలు కొబ్బరిచెట్టుమీదికి లాగివేశాడు. ఆ తాళంచెవులు మరొకరిచేతుల్లోకి పోయే

వరకూ యముడు కుమతిప్రాణాలు యెంతలాగినా రాలేదు. యెందుకంటే – ఆ తాళంచెవుల్లోనే కుమతి ఆయువుపట్టు వున్నది.

అప్పుడు యముడు కుమతిజీవుడ్ని యీడ్చుకొని వెళ్ళబోతుండగా, ఆజీవుడు యెట్లావున్నాడు? తానుయెంతో ఆస్తి, డబ్బూ సంపాదిచ్చాడు. తనకి యెంతోమంది పిల్లా మేకా, చుట్టాలు పక్కాలు వున్నారు. ఆ డబ్బుమీదా, వారి మీదా యింకా అతడికి ప్రేమవదల్లేదు.

అందువల్ల ఆ జీవుడు యేమన్నాడంటే- "అయ్యా యముడుగారూ! నన్ను వొక్కసారి యింటికిపోనియ్యండి మళ్లీవస్తాను" అని బ్రతిమాలాడు.

యముడికి యీ సంగతంతా తెలుసు. ఇతడ్ని యింటికి పోనిస్తే, తాళంచెవులు వెతికిపట్టుకుంటాడనీ, అప్పుడు ఇతడి ప్రాణాలు లాగివెయ్యటం చాలా కష్టమనీ, అంతేగాక కుమతిజీవితకాలం చెల్లిపో ... నీ, ఇక ఇట్లాంటివాళ్ళని భూమ్మీదవుంచటం మంచిదిగాదనీ యముడికి తెలుసు.

తెలిసి, యేమన్నాడో తెలుసా? "హోరిపిచ్చివాడా నీకు ఆయుర్దాయంమూడింది. నేను చేసేది యేమీలేదే" అన్నాడు యముడు.

"అయ్యో అయ్యా, అట్లా అనమాకండి నాకు భార్యాబిడ్డలపై ఇంకా భ్రమలు వదల్లేదు, వొక్కసారి పోనియ్యండి" అన్నాడా జీవుడు.

అయితే యీలోపల ఒకసంగతి జరిగిం . అదే సమయాన మరికొంతమందికి ఆయుస్సుమూడటంవల్ల యమభటులుపోయి వారిజీవుళ్ళని లాక్కొచ్చారు. వాళ్లంతా పెద్దపెద్ద లక్షాధికారులే.

వాళ్లుగూడా మన కుమతిజీవుడికిమల్లే తమ తమ కుటుంబాలమీద యింకా భ్రమల తీరలేదనీ, వొక్కసారి యింటికి పోనియ్యమనీ మొరబెట్టుకున్నారు. యముడు వాళ్ళమాటలు వినకపోయేసరికి, "నన్ను వదలండి, డబ్బు యిస్తాను; అదుగో ఆయన్ని పట్టుకుపోండి" అని ప్రతి వాడూ యముడికి లంచం పెట్టడానికి సిద్ధమయ్యారు.

అప్పుడు యముడు కుమతిజీవుడితో - "చూశావా లోకంపోకడ! బతికుండగా వీళ్ళంతా స్నేహితులేగందా? మరి తమకాడికి వచ్చినప్పుడు యేమంటున్నారో విన్నావు గందా! యింకా నీకు, యిదంతా చూసినాక యింటిమీదా, వూరిమీదా భ్రమలు వదల్లేదా?" అన్నాడు.

"అయ్యో, ఏలా వదుల్తుందండీ" అన్నాడు కుమతి జీవుడు.

"అయితే పద, ఒక షరతు. నువ్వు బతకాలని నిజంగా ఏ ఒక్కరన్నా యీభూమ్మీద కోరుకొంటూవుంటే నీ ప్రాణాలు నీకు యిచ్చేస్తాను. లేకపోతే మాట్లాడకుండా నా వెంట రావా" లన్నాడు యముడు.

సరే నన్నాడు కుమతిజీవుడు.

అప్పుడు యముడూ, కుమతీ గలసి కుమతియింటికి వెళ్ళారు. కుమతిశవం యింకా అక్కడే వున్నది.

"ముందు యెవర్నడుగుదాం?" అన్నాడు యముడు. కుమతి ఆలోచించాడు. తన కన్నతల్లి - యెనభై యేళ్ళది- వున్నది ఆవిడ "నేనన్నా చావకపోతిరా మానాయనో!" అని కుమతిశవంమీదపడి వొకటే మహాయిదిగా యేడుస్తున్నది. అదిచూసి కుమతిజీవుడు ముందు తనతల్లిని అడిగితే బాగుంటుందనుకొన్నాడు. యముడితో ఆ సంగతి చెపితే యముడుగూడా సరేనన్నాడు.

ఆమీదట కుమతిజీవుడు-"అమ్మా, నేను బతకటం నీకు సంతోషమేనా?" అని అడిగాడు.

ఆ ముసలమ్మ తలెత్తిచూసింది. యేమీకనపళ్ళేదు. అయినా గొంతు గుర్తుబట్టి, "నువ్వుబతకటం నాకు మహా సంతోషంరా నాయనా" అన్నది.

"అయితే తన ఆయుస్సు నీకు పోస్తుందేమో కనుక్కో." మన్నాడు యముడు.

"అయితే అమ్మా, నీ ఆయుస్సు నాకుపోసి, నన్ను బతికించరాదంటే అమ్మా" అన్నాడు జీవుడు.

అదివిని ముసలమ్మ యేమన్నదంటే- "అయ్యో నాయనా! నా ఆయుస్సు నీకు మహాచక్కగా యిచ్చేదాన్ని, కాని, చూడూ' నాకు యింతమంది మనమలు, మునిమనమలు, మందీ మార్బలం వున్నారుగందా. నేను చచ్చిపోతే వీళ్లంతా యేమికానురా నాయనా?" అన్నది.

వోసిముండా అనుకున్నాడు కుమతిజీవుడు.

అయితే యీసంభాషణ యితరులెవ్వరిక్కీ వినపడలేదు.

యిక యెవర్నడగాలాఅని ఆలోచిస్తుండగా "నేను తాడుతెగిన ముండనై పోతినో, నేను ముత్తయిదుగా ముందు జచ్చినా బాగుండేదో!" అనిభోరున యేడుస్తూ కుమతి భార్య కనబడింది.

అద్దిరా అనుకున్నాడు జీవుడు. భార్యని అడిగాడు. అడిగేవరకూ యేకధారగా యేడ్చిన భార్య అడగ్గానే తన "అత్తగారుచూస్తే కూచునిలేవలేదాయె. మరి తాను లేక పోతె ఈ సంసారం గతేంగాను? ఎలాగో తనే ఆ తంటాలు పడాలి, తను పోతే ఎలా" గన్నది.

ఆ తర్వాత కుమతిజీవుడు తనకొడుకుల్నీ, కూతుళ్ళనీ, యితరబంధువుల్నీ వాళ్ళఆయుస్సులో కొంతన్నా

యిచ్చి తనని బతికించమని ప్రతిమాలాడు. వుహూ, యెవ్వరూ సందుబెట్టలేదు.

"చూశావా మరి? నువ్వు నిజంగా బతకాలని యెవళ్ళకీలేదు. మరి నువ్వేమో యింకా యింటిమీద గాలి వదలేవంటావుంటివి. సరే యిక పద, వెళ్దాం" అన్నాడు యముడు.

"కాదు కాదు వుండండి. యింకా కొంతమంది వున్నారు. వాళ్ళనిగూడా అడుగుదాం" అన్నాడు కుమతి జీవుడు.

సరేనన్నాడు యముడు.

ఆమీదట తాను యిదివరకి అప్పులు పెట్టినవారి దగ్గరకు వెళ్ళాడు జీవుడు. వారంతా "చచ్చాడ్రా దుర్మార్గుడూ!" అని సంతోషించుచున్నారు. కుమతిజీవుడు అడగ్గానే వారంతా నానాతిట్లూతిట్టారు.

"నువ్వుచచ్చినందుకు మాకు మహాపండగ్గావుంది. యింకా నీకు ఆయుస్సుపోసి శనిని కొనితెచ్చుకుంటామా!" అన్నారు

"యేంమరి? యికనైనా భ్రమలువదల్లేదా నీకు?" అని యముడు అడిగాడు.

"ఆహా, మనుషులమీద భ్రమవదిలిపోయింది; కాని నా డబ్బుమీదమాత్రం యింకా వదల్లేదు, అంతేగాక నా

కొక స్నేహితుడున్నాడు, మాయిద్దరికీ వొకసారే కలరా తగిలింది. మరి అతడు బతికుంటే అతడ్ని అడగాలనుంది" అన్నాడు కుమతిజీవుడు.

"యెవ రా స్నేహితుడు? సుమతా? అయితే ఆతడు బతికేవున్నాడు. అతనికి చావులేదు'' అన్నాడు యముడు.

యేం, యెందువల్ల? అతడూ నాయంటిమనిషేగా?'' అన్నాడు కుమతిజీవుడు.

''కాదు, నీచావుతో అతడికి అయుస్సు పెరిగింది. యిక అతనికి చావులేదు'' అని చెప్పాడు యముడు.

అదెట్లాగో వివరంగా చెప్పమంటే, నువ్వే చూద్దువుగాని, పదమని యముడు ఆ జీవుడ్ని సుమతియింటికి తీసికెళ్ళాడు.

అక్కడ సుమతి తనభార్యాబిడ్డల్తోను, తనని చూడటానికివచ్చిన గ్రామప్రజల్తోనూ హాయిగా కబుర్లు చెప్తూతూ పరమానందంలో వున్నాడు.

అప్పుడు కుమతిజీవుడు — ''స్నేహితుడా, నీ ఆయుస్సు నాకు యిచ్చి నన్ను బతికించవా?'' అని సుమతిని అడిగాడు.

అప్పుడు సుమతి యిదంతా విని, యేమన్నాడంటే- ''నువ్వు నా స్నేహితుడివి మహాసంతోషంగా నా ఆయుస్సు యిస్తాను. కాని, నాఆయుస్సు నాచేతిలోలేదు.

యిదుగో యీ ప్రజలచేతుల్లో వున్నది. యెందుకంటే నేను చావసిద్ధంగావున్నప్పుడు యీప్రజలంతా తమఆయుస్సులో కొంతభాగం నాకు యిచ్చి నన్ను బతికించారు. అందువల్ల యీ ప్రజలంతా వొప్పుకొంటే అట్లాగేయిస్తాను''అన్నాడు.

అది విని కుమతిజీవుడు ఆ ప్రజల్ని అడిగాడు. అందుకు వా రేమన్నారంటే — ''నువ్వు బతికుండగా మమ్మల్ని దోచుకుతిన్నావు. మేము నీచేతా నీయంటివాళ్ళ చేతా నానాబాధలుపడ్డాము. కాని, కాలం తిరిగింది. మీరంతా చచ్చిపోయారు. యిక మళ్లీ మిమ్మల్ని బతికించటమంటే కొరివితో తలగోక్కోటమేగా'' అన్నారు.

''అయితే మరి సుమతిని మీరు యెందుకు బతికించారు?'' అని అడిగాడు కుమతిజీవుడు.

''యెందుకా? సుమతి నీకుమల్లే మమ్మల్ని పీల్చి పిప్పిజేయలా. పైగా, మేమంతా మాబాధలకి కారణం భగవంతుడని అనుకుంటావుంటే. భగవంతుడుగాదనీ, నీబోటిధనికులేననీ సుమతి మాకు నచ్చజెప్పాడు. మా కళ్ళుతెరిపించాడు. యెప్పుడైతేమేము కళ్ళు తెరిచామో అప్పుడే మీ హయాం చెల్లిపోయింది. మేము హాయిగా వుంటున్నాం. అందువల్ల సుమతిని మేము బతికించు కున్నాం. యిక సుమతికి చావులేదు. పోయినవాడుగూడా,

కలియుగం వున్నంతకాలం, ప్రజలు అతనికి ఆయుస్సు పోసి బతికించుతూనేవుంటారు" అని ప్రజలు కుమతిజీవుడికి చెప్పారు.

"విన్నావుగదా? యిక నీకు దిక్కెవ్వరూలేరు. వెళ్దాం పద" అన్నాడు యముడు.

అప్పుడు, 'నాదొక చిన్నమనవివున్నది. వింటారా?' అని కుమతిజీవుడు యముణ్ని అడిగాడు

చిన్నదేగండా అని యముడు సరేనన్నాడు.

"నన్ను కొంచెం యింటికిపోనియ్యండి నా తాళం చెవులుమాత్రం తెచ్చుకొంటాను" అన్నాడు కుమతిజీవుడు.

పాపం వాటికోసరం ఆ జీవుడు యెంతకొట్టుకాడుతున్నాడోగదా అని యముడు సరేవెళ్ళిరమ్మన్నాడు.

కుమతి తాళంచెవులు తేగా, "యిక వెళ్దాం పద" అన్నాడు యముడు.

అప్పుడు, "యేమీ అనుకోమాకండి. యింకొక్క చిన్నమనవి. యినప్పెట్టెలేని తాళంచెవులు యెందుకు చెప్పండి? కొంచెం ఆ పెట్టెగూడా తెచ్చుకుంటాను. మీ భటుల్ని నలుగుర్ని సాయంపంపండి." అన్నాడు కుమతి.

మరి ఆమాట నిజమేగా! పెట్టెలేనితాళంచెవులు యెందుకూ? అనుకొని యముడు సరేనన్నాడు అందుగ్గూడా.

ఆపర్నే కుమతిజీవుడు యమభటుల్ని తీసుకొని పోయి యినప్పెట్టె మోయించుకొచ్చాడు.

"మరి యిక వెళ్దాం ఆలస్యం చెయ్యమాకు." అన్నాడు యముడు.

వెళదాం వెళదాం. చూడండి, పెట్టెలోని డబ్బంతా వూళ్లోవాళ్ళకి అప్పుయిచ్చాను. డబ్బులేనిపెట్టె యెందుకు చెప్పండి? కనక వూళ్ళోకివెళ్లి ఆడబ్బు వసూలుచేసు కొస్తాను; కొంచమాగండి యముడుగారూ!'' అన్నాడు కుమతిజీవుడు.

ఆ సంగతీ నిజమేగా మరి! సరేననిఒప్పుకున్నాడు యముడు. కుమతిజీవుడు కాస్సేపట్లో ఆడబ్బంతా వసూలు చేసికొని తిరిగొచ్చాడు.

"యిక పోదామా?" అన్నాడు యముడు.

"ఆఁ, వెళదాంగాని మీకు కోపం రాకుండావుంటే ఒక్కమనవి. ఆఁ, యేమీలేదు. యేదో నాకింకా సంపాదన మీదా, కుటుంబంమీదా భ్రమలుతీరలేదు. అందువల్ల యీసారికి నన్ను వదలండి, భ్రమలుతీరినాక నేనే మీకు కబురుచేస్తాను తీసికెళ్ళమని" అన్నాడు కుమతిజీవుడు సిగ్గన్నాలేకుండా,

"ఆరి ముండాకొడకా! యెంతవాడవురా!! నీబోటి వాడికి యీ కలియుగం వున్నంతకాలమూ భ్రమలుతీరవు.

అందుకని అంతవరకూ మా చిత్రగుప్తుడు నీకోసం కాచుకొని వుండాల్సిందేనా? సర్లే, పదపద" అని యముడు కుమతిజీవుడ్ని గుప్పిట్లో పట్టుకుని, ఆ ఖునపెట్టె అదీ భూమ్మీదికి తన్నిపారేసి యమలోకానికి వెళ్ళిపోయాడు.

---

# యెత్తుకు పై యెత్తు

(పన్నెండోనాటిరాత్రి అవ్వ చెప్పిన కథ.)

ఇవాళ రాత్రిగూడ కొంచెం ప్రొద్దుపోయింది. అయినప్పటికీ పిల్లల్తోసహా కన్ను మూయనేలేదు. అవ్వ మంచం మీద కూచుని అవులించి, కథ ఆరంభించిది; నేను వూఁకొట్టుకున్నానని వేరేచెప్పనక్కరలేదు.

అనగా అనగా కనకనగరం అనే పట్నాన్ని శునకసేనుడనే మహారాజు పరిపాలించతా వుండేవాడు. వుంటే యేం జరిగిందంటే—అతడు నరకాసురుడి కంటే గూడా చక్కనిరాజు. గొర్రెల్ని తోడేలు ఆదరించినట్లు, యీరాజు తన ప్రజల్ని ఆదరించుతూ పరిపాలించుతున్నాడు. రోజూ కరువుకాటకాల్తో దినదినగండం నూరేళ్ళాయుస్సుగా ప్రజలు హాయిగా బతుకుతున్నారు.

అట్లావుండగా యేంజరిగిందంటే - యీ రాజుగారికి రూపసుందరి అనే కూతురు వున్నది. యీ రాచకుమార్తె అందం వర్ణించటానికి వెయ్యిమంది ఆదిశేషులకైనా తరంగాదు.



రూపసుందరి పుట్టి, పెరిగి, పెద్దదవగానే ప్రపంచంలోవున్న కవీశ్వరులంతా ఆమెనివర్ణించి యేదో నాలుగు డబ్బులు రాజుగారిదగ్గర పడుక్కుపోదామని వచ్చారు. కొందరు కవీశ్వరులు అమెకళ్ళనీ, మరికొంతమంది ఆమె చెవుల్నీ, యింకా కొంతమంది ఆమెవెంట్రుకల్ని మరి కొందరు ఆమెముక్కునీ, మూతిని- యిట్లా తలావొక అంగమూ యెంచుకొని వర్ణించి వర్ణించి వొక్కొక్క కవీశ్వరుడూ వెయ్యిభారతాలంత గ్రంథం రాశారు.

ఇదంతా చూసి రాజుగారికి వొక ఆలోచనతట్టింది. ఆమెఅందాన్ని ప్రదర్శించుకొని దేశ దేశాల్లోని రాచ కుమారుల్ని రప్పించి, లొంగతీసి, డబ్బుగుంజాలనీ, వాళ్ళ రాజ్యాలుగూడా మింగాలనీ రాజుగారిబుఱ్ఱలో పుట్టింది ఆలోచన.

ఆలోచించి యేంచేశాడంటే — "ఫలానా రాచ కుమార్తెకి వరుడుగావాలి; వరుణ్ణి రాచకుమార్తె యెన్ను కొంటుంది. యెట్లాగంటే, వచ్చిన రాచకుమారుడికి రాచ కుమార్తె కొన్ని ప్రశ్నలు వేస్తుంది. ఆ ప్రశ్నలకి తగిన సమాధానం యిస్తే రాచకుమార్తె అతణ్ణి పెళ్ళిచేసు కొంటుంది. తగిన సమాధానం యివ్వకపోతే అతడు నిర్బంధించ బడతాడు" అని అన్నిరాజ్యాల్లోనూ చాటింపు వేయించాడు.

యీ చాటింపు విని ముగ్గురు స్నేహితులు ఆ రాచ కన్యకని వోడించి, పెళ్ళిచేసుకోవటంకోసం గుఱ్ఱాలెక్కి బయలుదేరారు.

ఆ ముగ్గురిలోనూ మొదటివాడొక కోటీశ్వరుడి కొడుకు. రెండోవాడు జమీందారుబిడ్డ. మూడోవాడు భూస్వామికొడుకు. యీ ముగ్గురిదీ వొకవూరే. ముగ్గురూ వొకేచోట చదువుకొన్నారు; వొకేవయస్సుగలాళ్లుగూడాను. ముగ్గురూ మంచి ప్రాణస్నేహితులు.

ఆ ముగ్గురూ బయలుదేరి వెళ్ళేముందు తమలో తాము యేమనుకొన్నారంటే— "యిదుగో మనంముగ్గురం పాణస్నేహితులం. కనక ఒక కట్టుగావుందాం. ఆ రాజ కుమార్తె అడిగినప్రశ్నలకి మొదటివాడు యే సమాధానం యిస్తాడో తక్కినయిద్దరమూ అదేసమాధానం యివ్వాలి." అని కూడబలుక్కొన్నారు.

అట్లాఅనుకొని, ముగ్గురూ మూడు పంచకళ్యాణి గుర్రాలెక్కి, జైపరమేశా అని బయలుదేరి, కాకులుదూరని కారడవీ, చీమలుదూరని చిట్టడివీ దాటి, కొండలూ, కోనేరులూ దాటి కనకనగరందరిదాపుల కొచ్చారు.

వస్తే యేంజరిగిందంటే — అక్క డొక పసుపు పచ్చని వాగు ప్రవహించుచున్న . అది చాలా లోతుగా వున్నది.

యీ పసుపుపచ్చని వాగుని చూడగానే మన ముగ్గురుస్నేహితులకీ ఆశ్చర్యంవేసింది. యెందుకంటే, వాగులు పసుపుపచ్చ గా ఉంటయ్యా!

యిదేమిచిత్రమో! అని ఆ ముగ్గురూ ఆలోచించుతూండగా యివతలివొడ్డునకూచుని చేపలుపడుతున్న ఒక పల్లెకారి కనిపించాడు. కనిపించగా, ఆముగ్గురూ గుర్రాలు దిగి ఆ పల్లెకారిదగ్గిరకెళ్ళి, "ఓహో పల్లెకారీ! యీ వాగు పసుపుపచ్చగా వున్నదేమిటి?" అని అడిగారు.

అందుకా పల్లెకారి, "అయ్యా, యిది కనక నగరరాజ్యం. యీరాజ్యాన్ని యేలే రాజుగారికుమార్తె రూపసుందరి అనే చిన్నది వున్నది. ఆ చిన్నది రోజూ రెండుసార్లు స్నానం చేస్తుంది. ఆ స్నానంచేసిన నీరే యిట్లా యేరై పారుతున్నది. అదీ సంగతి." అని చెప్పాడు.

అప్పుడా ముగ్గురూ అబ్బురపడి, "ఆహా, యీ రాచచిన్నదాన్ని పొందనిభాగ్య మేమిభాగ్యం!" అనుకొని, తమగుర్రాలతోసహా నీళ్ళలో దిగి, యీదుకొని, అవతలి ఒడ్డు యెక్కి, పట్నంలో కెళ్ళారు.

పట్నంలో కెళ్ళి, వొక నాబోటి పేదరాశిపెద్దమ్మ యింట్లో ఆ రాత్రికి మకాంపెట్టి, మర్నాడుపొద్దున్నే లేచి రాజుగారిదర్బారుకి వెళ్ళారు.

అక్కడ రాజుగారిపక్కనఉన్న ఆసనంమీద రూప సుందరి కూచునివున్నది.

ఆ రూపసుందరి అందచందాలు యేమనిచెప్పను! పూర్ణిమనాటి చందురుడికిమల్లే ధగధగా మెరిసిపోతున్నది! అట్లాంటి రాచసిన్నదాన్ని చూడగానే మన ముగ్గురుస్నేహి తులూ మూర్ఛపోయారు. అప్పుడు రాజుగారు వారికి చన్నీళ్ళుకొట్టించగా తెలుకుని లేచారు.

తర్వాత ఆముగ్గురూ మూడుకుర్చీల్లో కూచున్నారు. రాసకుమార్తె తనతండ్రివద్దనుంచి వచ్చి, వారి కెదురుగా వొకకుర్చీలో కూచుంది.

కూచుని, "అడగవచ్చునా?" అని వారి నడిగింది.

వారు అడగవచ్చునన్నారు

అప్పుడు రూపసుందరి. 'అయితే వినండి. మొదటి ప్రశ్న: ఈ కనకనగర మహారాజ్యంలో మృతజీవు డెవరు?' అని అడిగింది.

మృతజీవుడు అంటే చచ్చిపోయినా బతికివున్న వాడితో సమానమేనని అర్థం. యీ ప్రశ్న వినగానే ఆముగ్గురికీ చాలా ఆశ్చర్యమేసింది. అరె, చచ్చిపోతే మనిషి యెట్లా బతికుంటాడూ అని !

అందుకని మొదటివాడు యేమాలోచించాడంటే- మృత అంటే చచ్చిపోయినా అని అర్థ గందా, అందువల్ల తనవాళ్ళల్లో యెవరు చచ్చిపోయారా అని ఆలోచిస్తే, తన ముత్తాత మొన్నిమధ్యనే చచ్చిపోయినసంగతి గ్యాపకానికొచ్చింది. వచ్చి, అతడు "మృతజీవుడు మా ముత్తాత!" అన్నాడు చప్పున.

"కాదు, మా తాత" అన్నాడు రెండోవాడు.

"అదేమీగాదు. మా నాన్న" అన్నాడు మూడో వాడు యిట్లా ఆ ముగ్గురూ ఆ రూపసుందర్ని తమదిగా చేసుకోవాలనే వుద్దేశ్యంతో, వచ్చేముందు ప్రాణస్నేహితులుగా తాము చేసుకొన్న ప్రమాణంసంగతి గాలికివదిలేసి తమలోతామే రెట్టించుకోసాగారు.

సరే, అదట్లా వుంచుదాం. యిక రాజకుమారి రెండో ప్రశ్న యేమని అడిగిందంటే — "జీవచ్ఛవం యెవరు?" అనడిగింది.

జీవచ్ఛవం అంటే బతికివున్నా చచ్చినవాడితో సమానం అని అర్థం

ఆ ప్రశ్నకి మొదటివాడు యేమన్నాడంటే - "నా రెండోమిత్రుడితండ్రి జీవచ్ఛవం!" అన్నాడు.

దాంతో రెండోమిత్రుడికి - అంటే జమీందారు కొడుక్కి—మండుకొచ్చింది. తనతండ్రి పెద్ద జమీందారు. తాను జమీందారుకొడుకు. అట్లాంటిది యీ శుంఠ తన తండ్రిని జీవచ్ఛవం అంటాడా? అనుకొని—

"కాదు, రాజకుమారీ! నాతండ్రి గాదు జీవచ్ఛవం. నా మొదటిస్నేహితుడితండ్రి జీవచ్ఛవం యింకా కావాలంటే నా మూడోస్నేహితుడితండ్రి జీవచ్ఛవం." అని జమీందారుకొడుకు అన్నాడు.

యిట్లా ఆ ముగ్గురుమిత్రులూ నీతండ్రి జీవచ్ఛవమంటే నీతండ్రి జీవచ్ఛవమని వొకర్నొకరు రెట్టించుకొంటూవుంటే యిదంతా యేమిటో తెల్సుకోవాలని రాజకన్యకకి కుతూహలం గలిగింది. కలిగి, "మీలో వొక్కొక్కరే ఆ కథేమిటో వివరంగా చెప్పండి," అన్నది.

అడిగిందేతడవుగా మొదటివాడు - అంటే కోటీశ్వరుడికొడుకు-అందుకొన్నాడు. అందుకొని యేమని చెప్పుతున్నాడంటే....

"రాసకుమారీ, విను. వీడితండ్రి వొక పెద్ద జమీందారు. కొన్నివేలయకరాలపొలం ఉన్నది. అయితే జమీందారు వొట్టి లుచ్చా. వొకనాడు వాడు తెగతప్పతాగి, తూలుతూ బజారునవస్తూ కనపడినవాళ్ళనల్లా బూతులుతిడతాఉంటే, అటు ఒక మాదిగవాడురావటం జరిగింది వాడ్నిగూడా యీ జమీందారు తిట్టాడు. అప్పుడా మాదిగవాడు తనకాలిపాతచెప్పు తీసి చెంపలంతా వాచేటట్లు పెడీఫెడీ బాదాడు. తాను జమీందారైయుండి మాదిగవాడిచేత చెప్పుదెబ్బలుతినటమా? అందువల్ల వాడ్ని జీవచ్ఛవం అన్నాను."

వోష్ యింతేగంద! చీకట్లోచూడక యెవరో తాగుబోతని ఆ మాదిగాడు కొట్టాడు. అంతేగాని, జమీందారని తెలిస్తే కొట్టేవాడేనా? గుండా, చెరువా?" అని జమీందారుకొడుకు సమాధానంపలికి, రాచకుమార్తెతో యేమంటున్నాడంటే—

వొహో, రాసవారిచిన్నదానా! యిక నేనుచెప్పేది విను. వీడితండ్రి వొక పెద్ద కోటీశ్వరుడు. కొన్నివందల కోట్లరూపాయలు వున్నవాడు. అయితే బుద్ధిమాత్రం కుక్కబుద్ధి. వొకసారి యేంజరిగిందంటే - ఒకనాడు వొకజ్యోతి

ష్కుడు వీడితండ్రివద్దకొచ్చి తాను చేయిచూసి, జాతకం బాగా చెప్తానన్నాడు. సరే, ముందుముందు తనకి యింకా యెట్లా కలిసివస్తుందో తెలిసికోటానికి వాడు చెయ్యి చూపించుకొన్నాడు. అప్పుడా చెయ్యిచూసి ఆ జ్యోతిష్కుడు యేమన్నాడంటే "అయ్యా; తమరిపేరిట వొకనిధి రావాల్సివున్నది అది మేడకింద యిరవైగజాలలోతున వున్నది. అక్కడ రెండు లంకెబిందెలు వున్నయ్యి. ఆ బిందెలనిండా బంగారం, వజ్రాలూ వున్నయ్యి. అవి కొన్నివందలకోట్లరూపాయల ఖరీదు చేస్తయ్యి, అని చెప్పాడు. సరే, ఆమాటల్ని వీడితండ్రి నమ్మాడు. చెయ్యాల్సినవిధానమంతా ఆ జ్యోతిష్కుడుద్వారానే తెల్సికొన్నాడు. తాను ఆ మేడలోంచి యింకొక మేడలోకి మారి, ఆ జ్యోతిష్కుణ్ణి తనయింట్లోనే వుంచుకొని, వాడికి పంచభక్ష్యపరమాన్నాలు భోంచేయబెడుతూ, ఆ జ్యోతిష్కుడు యీ పూజకొక వెయ్యిరూపాయలు, ఆ పూజకొక లక్ష రూపాయలు కావాలని అడుగుతూంటే అవన్నీ యిస్తూ, వొక నెలరోజులతర్వాత తానున్న మేడని పడగొట్టించి. త్రవ్వకం ప్రారంభించాడు. నిద్రాహారాలు లేవు. యెప్పుడూ అక్కడే. తవ్వేపలుగులికి ఖంగుమని కాస్త రాయి అట్లా తగలగానే అయ్యగారూ, 'యివిగో బిందెలు' అని కూలీలు అరుస్తావుంటే 'యెక్కడ్రా? యెక్కడ్రా?! అని వీడితండ్రి

కేకలుబెడుతూ వున్నాడు. యిట్లా యిరవై గజాలూ తవ్వారు. తవ్వితే చీకి పిండిగట్టిన యెము లుతప్ప యింకేమీ కనపడలేదు. యెంత తవ్వినా అంతే. అరే, మోసం జరిగిందిరా అని వీడితండ్రి గబగబా యింటికి పరుగెత్తి చూస్తే ఆ జ్యోతిష్కుడు యింట్లో లేడు. భార్య నడిగితే 'అయ్యో, మీరు తెమ్మన్నారని నా నగలన్నీ పట్టుకెళ్ళాడే!' అని లబోదిబోమన్నది. అట్లాంటి శుంఠ వీడితండ్రి. అందుకనే వాణ్ణి జీవచ్ఛవం అన్నాను. యిక మూడోవాడి తండ్రిసంగతి. వాడొక పెద్ద భూస్వామి. కొన్ని వందల యకరాలభూమి వున్నది. అయితేయేం, వాడిబుద్ధి పందిబుద్ధి. వాడి కొక తమ్ముడున్నాడు. ఆ తమ్ముడికి పిల్లల్లేరు. ఇదిచూసి వాడికి ఆశబుట్టింది. అదివరకి తమ్ముణ్ని పలకరించేవాడేగాదు. కాని, యెప్పుడైతే తమ్ముడికి యిక పిల్లలు పుట్టరని ఖాయపరచుకొన్నాడో అప్పుడు వాళ్ళంతా నవ్వుచేసుకొని తమ్ముణ్ని, తమ్ముడుభార్యనీ, తీసుకొచ్చి తనయింట్లోనే వుంచుకొని, మేవానుకోసం తన ఆస్తిమీదగూడా పెత్తనం యిచ్చాడు తమ్ముడికి. తమ్ముడు రెండోపెళ్ళి చేసుకోకుండాచూశాడు. కాని చివరికి యేం జరిగిందోతెలుసా? తమ్ముడిభార్య గర్భందాల్చింది. ఆ సంగతి తెలిసినాక అగర్భం తీసివేయించాలని నానా తిప్పలూపడ్డాడు. కాని, వీడి యెత్తులు తమ్ముడికి బాగా

తెలుసు. అందువల్ల అతను ముందుగానే జాగ్రత్తపడ్డాడు. కొన్నాళ్ళకి తమ్ముడి భార్య నీళ్ళాడింది. మగబిడ్డను కన్నది. అప్పుడు తమ్ముడూ, తమ్ముడికుటుంబమూ తమ యింటికి వెళ్ళిపోయారు. అట్లా వాడి ఆశలు అడియాస లయ్యాయి. అంతేగాక, తనభూమిమీద యిన్నిసంవత్స రాలకిగాను ఆదాయంచూసుకొంటే పెద్ద తొర్రవచ్చింది. అంటే తమ్ముడు కాజేశాడన్నమాట. ఇట్లా ఈ యిసుక తక్కెడగాడికి పేడతక్కెడగాడిపని జరిగింది. అందుకని వీడితండ్రినిగూడా జీవచ్ఛవం అన్నాను. అని జమీందారు కొడుకు చెప్పాడు.

అప్పుడు యిదంతా విని రాజకుమారి నవ్వాపుకో లేక ఆపుకొని తనమూడోప్రశ్న యేమని వేసిందంటే—

"ఈ రాజ్యంలో కాకుల్లో హంస యెవరు?"

'నేను' అన్నాడు మొదటివాడు. నే నన్నాడురెండో వాడు. నేనే నన్నాడు మూడోవాడు.

యిట్లా యేప్రశ్న వేసినా ఆముగ్గురూ కుమ్ములాడు కొన్నారు. కాని, ఫలితంలేకపోయింది. రాసకుమారికి ఆ సమాధానాలు నచ్చలేదు. అప్పుడు వెంటనే ఆముగ్గుర్నీ జైలుకొట్లల్లోకి తోసిపారేశారు. వొక్కొక్కడికిగాను లక్షవరహాలు యిస్తేనేగాని వాళ్ళని విడిచిపెట్టనని శునక సేనమహారాజుగారు ఆ ముగ్గురి తల్లిదండ్రులక్కి కబురం పించారు.

యిట్లా ఆరాజు తనకూతుర్ని అడ్డంపెట్టుకొని దోచి పారేస్తున్నాడు. యెంతోమంది యువకులు తమప్రాణాలూ, మానాలూ పోగొట్టుకొన్నారు.

యిదంతా అమరుడనే వొక కూలీయువకుడు విన్నాడు. అంతేగాదు. యీ రాజుగారిపరిపాలనలో ప్రజ అంతా యెట్లా నరకయాతన పడుతున్నారోగూడా అతనికి బాగా తెలుసు.

అందువల్ల యీ పరిపాలన యెట్లాగైనా అంతం చెయ్యాలనుకొన్నాడు అమరుడు.

అనుకొని వొక చక్కని యెత్తువేశాడు. రాజ్యంలో వున్నయువకుల్ని, వృద్ధుల్ని అనేకమందిని కూడదీశాడు. చేరదీసి వారికి రకరకాలవేషాలు వేయించి, ఒకనాడు అందర్నీ తీసుకొని రాజదర్బారుకు బయలుదేరాడు. వీళ్ళం దర్నీ చూసి రాచకుమార్తె ప్రశ్నలకి సమాదానం చెప్పి, ఆమెని పెళ్లిచేసుకోటానికి వచ్చినబాపతుగందా అనుకొ న్నాడు శునకసేనుడు; అంతేగాదు, వీళ్ళంతా ఆ ప్రశ్నలకి సమాధానం యివ్వలేకపోవటం ఖాయంగనుక, వీళ్ళందర్నీ బంధించి, వీళ్ళతల్లిదండ్రులవద్దనుంచి డబ్బు గుంజ వచ్చునుగందా అని శునకసేనుడు లోపల్లోపల మహా ఆనందించాడు.

సరే, రూపసుందరి వాళ్ళని ప్రశ్నలడగటం ప్రారంభించింది. అమరుడు ఆ ప్రశ్నలకి సమాధానంయిస్తున్నాడు.

'జీవచ్ఛవం యెవరు?' అని రూపసుందరి అడిగింది.

'నీతండ్రి. ప్రజల్ని సుఖపెట్టలేని యీరాజు బతికి వున్నా, చచ్చినవాడితో సమానమే!" అన్నాడు అమరుడు.

'మృతజీవు డెవరు?' అని యింకొకప్రశ్న అడిగింది రూపసుందరి.

"నా మిత్రుడు. అతడిపేరు మృత్యుంజయుడు. అతడు నీతండ్రి క్రూరపరిపాలనని యెదిరించమని ప్రజలికి చెప్పినందుకు నీతండ్రి అతడ్ని వురితీయించాడు. కాని, అతడు చచ్చినా యింకాప్రజలహృదయాల్లో బతికేవున్నాడు" అన్నాడు అమరుడు.

అప్పటికి రాజుగారికి ఆగ్రహం ముంచుకొచ్చింది. వీళ్ళందర్నీ బంధించమని తనభటుల్ని ఆజ్ఞాపించారు కాని, వాళ్ళు కదల్లేదు. యెందుకనంటే యీరాజుగారు పోవటం వాళ్ళకీయిష్టమే. యిట్లాంటిసమయం యెప్పుడు వస్తుందా అని వాళ్లు కాచుకొనివున్నారు.

సరే, అప్పుడు అమరుడు తనతోపాటువచ్చినవారి సహాయంతో రాజుని, మంత్రుల్ని బంధించాడు. రాసకుమార్తెని 'నీయిష్టంవచ్చినచోటికి పొ'మ్మన్నాడు. అంతవరకు జైల్లోవేయబడ్డవాళ్ళని విడిచిపెట్టాడు.

ఆమర్నాడే బహిరంగంగా విచారించి రాజుని వురి దీశారు. మంత్రులకి యావజ్జీవశిక్ష వేశారు. ప్రజలందరిచేతా యెన్నుకోబడేవారే దేశంపరిపాలిస్తారని ప్రకటించారు.

అప్పట్నుంచీ ఆ దేశప్రజలు యావన్మందీ సుఖంగా బతుకుతున్నారు. ఇక మనమూ హాయిగా నిద్రపోదాం అంటూనే అవ్వ కుక్కిమంచాన ఒరిగింది.

---

## రాతా — గీతా

(పదమూడో నాటిరాత్రి అవ్వ చెప్పినకథ.)

ఆనాడు అవ్వా నేనూ గాక యింకా కొంతమంది పూటకూళ్ళకి వచ్చినవాళ్ళు—వున్నారు. అందరం బయట చేరాము. అప్పటికి యేదన్నా కథ చెప్పమని అవ్వని నే నింకా అడగనేలేదు. భోజనానికివచ్చినమనుషుల్లో యేదో వాదం పెరిగి అది ఆఖరికి మన ప్రభుత్వంమీదవరకు వచ్చింది.

అందులో వొకాయన, పడుకొన్నవాడల్లా దడాలున లేచి కూచుని యిలా అన్నాడు :

"ఆఁ, పెత్తనం, ప్రెభుత్తం! పెతివాడికీ యీ కాలంలో యిదొక ఆగడమయ్యింది! నీయింట్లో కూడు లేకపోతే ప్రెభుత్తం కారణమా! నీకు యిల్లు లేకపోతే

ప్రెబుత్తం కారణమా! దాగావుంది! మెసకెటి కేదో అన్నట్టు—కూ కడు కనలేకపోతే అల్లుడిమీదపడి యేడ్చి నట్టున్నది! ఆ భగవంతుడు రాసిపెట్టినదానికి ప్రెబుత్తం యేంచెయ్యగలడూ, బెమ్మదేముడైతే మాత్తరం యేం చెయ్యగలడూ? ఆ, యేమండి! – మీ రెవురో గాని–యేమం టారూ?'' అని ఆ మనిషి నావంక చూసి అన్నాడు.

''అవున్లెండి మరి! రాతఅనేది అలా గీసివుంటే మనమేం చెయ్యగలమూ?'' అని నేను అన్నాను.


ఇక దానిమీద అవ్వ అందుకొని ''నాయనా, నేనొక మాట చెబుతా వింటారా?'' అని అడిగింది.

''ఆఁ, యింటాం, యింటాం నువ్వు పెద్దదానివి మా అందరికంటే, నువ్వు చెప్పు అమ్మమ్మా....'' అని ఆ మనిషి అన్నాడు. అందరూ సరేనన్నారు.

ఆమీద అవ్వ ఒక్క నిట్టూర్పువిడిచి, ''చూడండి నాయనా, మీకె. రిక్కి కష్టంకలిగించటం నాకిష్టంలేదు. వున్న మాటేదో చెబుతాను. యేమీ అనుకోమాకండి.'' అంటూ ఒక కథ ప్రారంభించింది:—

శ్రద్ధగా వినండి బాబూ. అనగా అనగా ఒకవూళ్లో యిద్దరు అన్నదమ్ములుండేవాళ్ళు. పెద్దవాడిపేరు పేరయ్య; చిన్నవాడిపేరు సూరయ్య. వీళ్ళకి తల్లిదండ్రులున్నారు.

20 యకరాల పొలమున్నది. పెద్ద పెంకుటిలోగిలి వున్నది. చుట్టపక్కాలూ, స్నేహితులూవుండారు. అంతాబాగావున్నది.



అయితే యేం జరిగిందంటే-యిట్లావుండగా-కొన్నాళ్ళకి తండ్రి ముసలితనంలో మంచమెక్కాడు. జబ్బు నయమయ్యేటట్లు లేదు. అందువల్ల ఒకనాడు కొడుకుల్ని దగ్గరికి పిల్చి యేమన్నాడంటే - "నా ఆయుస్సు తీరిపోయింది. యిక నేనెంతోకాలం బతకను. కనక చచ్చిపోయేముందు మీకు నే జెప్పేదేంటంటే - న్యాయంగా నడుచుకోండి. పరులసొమ్ము తాకమాకండి. అన్నిటికీ ఆ శ్రీమన్నారాయణమూర్తే వుంటాడు. ఆ నారాయణమూర్తి దయవల్లనే మనం సుఖంగా బతగ్గలుగుతుండాము" అని చెప్పి తండ్రి ప్రాణాలు వదిలాడు.

తండ్రి చెప్పినమాట పెద్దవాడైన పేరయ్య మనసులో బాగా నాటింది, కాని చిన్నవాడయిన సూరయ్యకి అదొక లెక్కగాలేదు.

సరే, తండ్రి చచ్చిపోయినందుకు అందరూ దుఃఖించారు. దహనసంస్కారాలుచేశారు; యింటికితిరిగొచ్చారు. కాలం వెళ్ళమారిపోతున్నది. అట్లా కొంతకాలంజరగ్గా జరగ్గా సూరయ్యబుర్రలో పురుగుతొలిచింది. తన భాగం తనకి కావాలన్నాడు; యేరిటి కాపురం పెడదామన్నాడు అన్న యెంతో చెప్పిచూశాడు వుహూఁ, యేమీ లాభం లేకపోయింది. ఆమీద అన్న వొప్పుకొన్నాడు. పొలం చెరి పదెకరాలూ సమానంగా పంచుకున్నారు. కాని, వస్తువుల పంపకంవద్దా, యిల్లుపంపిణీవద్దా సూరయ్య పేచీ బెట్టాడు. "నేను చిన్నవాణ్ని; నాన్నకు నామీద యెక్కువ ప్రేమవుండేది. యింట్లో మెట్టుభాగం నాకు రావాల్సిందే" అని మొరకాయించాడు. అన్న సరేనని ఒప్పుకొన్నాడు. అది అంతటితో అయిపోయిందా? లేదుబాబూ, లేదు లేదు. వస్తువుల పంపకంవద్ద చాలా గొడవ జరిగింది. అన్నిటిక్కీ అన్న తగ్గివచ్చాడు. కాని ఆఖరికి తండ్రి వుపయోగించిన పొన్నుకర్రవద్ద తగువు వచ్చింది. "నేను పెద్దవాణ్ని. నాన్న వుపయోగించిన కర్రని నేనే వుపయోగించాలి. నువ్వు చెప్పినవాటికన్నిటిక్కీ ఒప్పుకొన్నానుగదా, యీ

విషయంలో నువ్వు వొప్పుకో'' అన్నాడు పేరయ్య. దానికి సూరయ్య ససేమిరా అన్నాడు.

అది అట్లావుండగా ఆ విషయంలో పేరయ్యభార్య గూడా కలగచేసుకొన్నది. కర్రిమాత్రం వదలమ:క మన్నది. కాని పేరయ్య యేంచెయ్యగలడు? తమ్ముడు వింటాడా? తామిద్దరూ తగూలాడుకొంటూంటే లోకులకి లోకువగాదూ? అందువల్ల బాగా ఆలోచించి ''వద్దు. వాడినే తీసుకోనియ్యి. అన్నిటికి ఆనారాయణమూర్తే వుండాడు" అని పేరయ్య భార్యతో అన్నాడు.

అప్పుడు వాకిట్లో యేదో గింజలేరుకుని తింటూన్న కాకి వొకటి ఆ సంభాషణ విని పకపకామని తుర్రున లేచి పోయింది. దానర్థం యేమిటో వారికి బోధపడలేదు.

పేరయ్య అనుకొన్నప్రకారం పొన్నుకర్రని తమ్ముడికి యిచ్చివేశాడు; తగాదాతీరిపోయింది. యెవరి మానాన వారు బతుకుతున్నారు.

యిట్లావుండగా యేంజరిగిందంటే—అన్నదమ్ము లిద్దరికి చెరి ఆరు:ుదరూ పిల్లలు పుట్టారు. కాలం గడచి పోతున్నది. అయితే యేమయ్యిందంటే, పేరయ్య యెప్పుడూ భగవంతుడ్ని తలుచుకోందే యేపనీ చేసేవాడు గాదు. అట్లాగే సూరయ్యగూడాను. కాని పేరయ్యఆస్తి మాత్రం పీసపావుగూడా పెరక్కపోగా, పైగా ఆనాటి కానాడు తరుగుతూవచ్చింది. సూరయ్యఆస్తి దిబ్బలేసుకు

పోతున్నది. యిదేమిటో యెందుకల్లనో పేరయ్యకు అర్థంగాలేదు; నారాయణమూర్తి అట్లా రాసిపెట్టాడుగామా అని అనుకొన్నాడు. సూరయ్యా అంతే అనుకొన్నాడు; తన ఆస్తి పెరుగుతున్నదంటే అది భగవంతుని దయవల్లనే అనుకొన్నాడు.

తరిగిపోతూవున్న ఆస్తిని నిలబెట్టటానికి పేరయ్య యేంతగానో ప్రయత్నించాడు: యేన్నెన్నో వ్యాపారాలు చేశాడు; యెంతో వ్యవహారం నడిపాడు. కాని ఫలితం మాత్రం లేకపోయింది. యింతలో అతని కొడుకులు పెరిగి పెద్దవాళ్ళయ్యారు. తమతండ్రి వొట్టి దద్దమ్మ అని నిర్ణయించుకొని, పోగా మిగిలిన ఆస్తిని తలోయకరమూ పంచుకొన్నారు.

సూరయ్యవిషయంలోనూ దాదాపు అంతే జరిగింది. అంటే; అతడి కొడుకులుగూడా ఆస్తిని పంచుకున్నారు. యెవరి దోవన వారుంటున్నారు.

అట్లావుండగా యేంజరిగిందంటే–పెద్దతనమొచ్చిన కొద్దీ పేరయ్యకి అనుమాన మెక్కువయ్యింది. తన ఆస్తి యిట్లా తరిగిపోవటానికి కారణమేంటి? తన తండ్రి చెప్పినట్లు తాను నారాయణమూర్తిమీదే నమ్మకముంచి పని చేశాడే!? మరి యిదేమిటి, యిట్లా జరిగింది?

సూరయ్యకొడుకులు ఆస్తిపంచుకొన్నారన్నమాటేగాని క్రమేణా అప్పులపాలై, అదికాస్తా పోగొట్టుకొన్నారు.

మరి పేరయ్యకళ్ళయెదుటనే పేరయ్య కొడుకులుగూడా అంతేఅయ్యారు. యేమిటీ దీనికంతటికీ కారణం?

పేరయ్య తానేమో చాలా ముసలివాడయ్యాడు. యిక యెంతోకాలం బతకడు. అందువల్ల యీ రహస్య మేమిటో నలుగుర్నీ అడిగితెలుసుకొందామని బయలు దేరాడు కర్రిపోటు వేసుకొంటూ.

ముందు తన పౌరోహితుడి వద్దకి వెళ్ళాడు. సంగ తంతా చెప్పాడు. అప్పుడాయన బాగా ఆలోచించి "నువ్వు శాస్త్రాల్లో చెప్పినట్లు గోదాన, భూదానాలు చెయ్యలేదు. అందువల్ల యిలా జరిగింది" అన్నాడు.

అప్పుడు పేరయ్య అన్నాడుగందా - "నేను పెద్ద ఆస్తిపరుడ్ని గాదు అయినా వున్నంతలో మంచేజేశాగాని చెడు చెయ్యలేదు. తమరు చెప్పినట్లు గోదానాలవ్వీ చెయ్య టానికి నేను ధనికుణ్ణిగాదు. అయితే తమరు చెప్పినవన్నీ మా తమ్ముడు సూరయ్య చేశాడే, వాడిఆస్తి యెందుకని పోయింది?" అని అడిగాడు.

ఆ సంగతి తనకు తెలియదని ఆ పౌరోహితుడు అన్నాడు.

ఆమీద పేరయ్య తన గ్రామపెద్దవద్ద కెళ్ళాడు. ఆ గ్రామపెద్ద వొక భూస్వామి; చాలా ధనికుడు. పేరయ్య చెప్పింది విని ఆ భూస్వామి యేమన్నాడంటే — "యీ కాలంలో పెద్దవాళ్ళంటే గౌరవంలేకుండాపోయింది. కులం

కట్టుబాటు లేదు. అందువల్లనే యిదంతా వచ్చింది'' అన్నాడు.

అప్పుడు పేరయ్య అన్నాడుగందా-''నేను పెద్దవాళ్ళని గౌరవించాను. యే కట్టుబాట్లనీ దాటలేదు. మరి యిదంతా యెందుకు జరిగింది?'' అని అడిగాడు.

''ఆ సంగతి నాకు తెలవదు; యెవరి రాత వారిదే'' అన్నాడు భూస్వామి.

యిట్లా యెవరినడిగినా అదే చెబుతున్నారు. యెక్కడ వినబోయినా రాతా-గీతా! అందువల్ల పేరయ్యకి విసుగుపుట్టి యిక యెవర్నీ అడక్కుండా వూరుకొన్నాడు. కాని కొన్నాళ్ళకి వొక గొప్ప వేదాంతి వచ్చాడని తెలిసి, పేరయ్య అక్కడకు వెళ్ళి, అంతా చెప్పి సమాధానం అడిగాడు.

అప్పు డా వేదాంతి గొంతు సవరించి, కళ్ళుమూసుకొని ''యిదంతా ఖర్మ బాబూ, ఖర్మ!'' అని అన్నాడు.

ఆ మాటతో పేరయ్యకి మరీ విసుగుబుట్టింది. ఛీ, యెక్కడికిపోయినా యిదే మాటా! యిక యెవర్నీ అడగ్గూడదనుకొంటూ, పేరయ్య ఆరాత్రి ఆ వూళ్లో సత్రంలో పడుకొన్నాడు. ఆ సత్రంలో చాలామంది బాటసారులు పడుకొని వున్నారు. తన గొడవ యెవరికీ చెప్పగూడదనుకొంటూనే పేరయ్య పక్కనున్న ముసలాయనతో అంతా చెప్పేశాడు.

ఆ ముసలాయన సాంతంగా విని యేమన్నాడంటే ''నువ్వు వొట్టి పిచ్చివాడిమల్లే వుండావు. కాలం యెటు

వంటిదో యెరగవు! యీ కాలంలో న్యాయానికీ ధర్మానికీ కూడుందా? అది తెల్సికొన్నందువల్లనే ఆనాడు నీ మాటలు విని కాకి నవ్వింది. నువ్వు న్యాయానికి నిలబడినందువల్లనే నీ ఆస్తి అంతా పోయింది. యిక నీ తమ్ముడు యీలోకం యొక్క గుట్టుమట్టులు గ్రహించినవాడైనందున అనేక విధాల అడ్డమైనకూటికీ లోనొగ్గి బాగా సంపాయించాడు. కాని అతనికొడుకులు పంచుకొనగానే చీలికలూ పేలికలూ అయిపోయింది. దానికితోడు చుట్టూవున్న దోపిడీవల్ల వారి ఆస్తిగూడా హరించుకుపోయింది. దేశంలో యెంతో సంపద వున్నది. కాని ఆ సంపదంతా కొద్దిమనుషుల చేతుల్లోవుంటంవల్ల యీతారుమారులన్నీ జరుగుతున్నయ్యి. తెలిసిందా?''

అని ఆ ముసలాయన-చూస్తుండగానే-భగవంతుని అవతారమెత్తాడు. పేరయ్య కళ్ళు భయర్లు కమ్మగా తేరు కొని కొంతసేపటికి అన్నాడుగందా — "స్వామీ! అంతా మీచే ఛల్లో వున్నదంటారు. కర్మ మంటారు. ఇదంతా నిజమేనా?''

అప్పుడు భగవంతుడు యేమన్నాడంటే - "కర్మ అంటే యేమిటనుకొన్నావు? తెలివిగలవాడు తెలివితక్కువ వాడ్నిచూసి అనేమాట కర్మ! అంతకంటే దానికి అర్థం లేదు. ధనికుడు తాను యెన్ని కూళ్ళుగుడిచినా వొక్క కొబ్బరికాయతో దేముడు సంతోషిస్తాడని అనుకొంటాడు.

సంపాదించినకొద్దీ అదంతాభగవంతునిదయే అనుకొంటాడు. అంతేగాని తానుచేసే మోసమే తన ధనానికి మూలం అనుకోడు. వ్యాపారి లాభంవస్తే భగవంతుణ్ని పొగడుతాడు; నష్టంవస్తే తెగడుతాడు. యివన్నీ నేను చెయ్యమన్నానా? కనక యిప్పు డర్థమైందా? అందువల్ల మోసం చెయ్యనందు వల్లనే నువ్వు బీదవాడివయ్యావు...."

"మరి నాబోటి బీదాళ్లు బాగుపడే మార్గమేంటి? మేము అందరమూ లోకాన్ని మోసం చెయ్యాలంటారా?" అని పేరయ్య అడిగాడు.

"అదే పిచ్చిమాట! మోసందేనికి? యీభూమిమీద పుట్టిన ప్రతివాడికీ హాయిగా సుఖపడేహక్కున్నది. అందువల్ల ఆ సుఖం మీకు లేకుండాచేసిన కారణాన్ని తొలగించి మీరంతా సుఖపడండి. అంతేగాని పరమాత్ముడి దయ అనుకొన్నందువల్ల వచ్చేదేమీలేదు. మీకు కావలసిన దంతా యిచ్చాను. అది వుపయోగించుకోటం మీకు చేత గాకపోతే అది నాతప్పా యేమిటి!? అందువల్ల నీ బీదరికానికి కారణం దోపిడి. నువ్వు సుఖపడాలంటే రెండు మార్గాలున్నాయి. ఒకటి లోకాన్ని మోసగించి బతకటం, రెండోది యీదోపిడీపోయేటట్టు బీదలంతా కలిసి పనిచేసే టట్లు చేయటం. యిందులో నీ కేది గావాలి?" అని భగవంతుడు అడిగాడు.

"ఆఖరు మార్గమే," అన్నాడు పేరయ్య.

"భేష్. అదే మంచి పద్ధతి. యిక నే వస్తాను, తెల్లవారుతున్నది" అంటూ భగవంతుడు అంతర్ధానమై పోయాడు.

"వోశ్, రాతా గీతా అంటే యిదా!" అనుకొన్నాడు పేరయ్య.

అని అవ్వ కథముగించి యిలాఅన్నది—

"అసలు సంగతి అదీ బాబూ! మన కృషితోనే వున్నది అంతా. సరేగాని, ఒక ప్రభుత్వాన్ని ప్రజలందరూ యెన్నుకొన్నారంటే యెందుకూ? ఆ మంత్రులు జీతాలతో జేబులునింపుకోటానికా? ప్రజలబీదరికం తొలగించటానికా?

"అయితే అవ్వా, నీగ్గూడా కమ్మీనిస్టు జీడి అంటిందల్లే వుండదే?" అన్నాడు ఆ మనిషి.

"నిజం చెప్పటమే నేను చేసిన పాపమైతే నిజంగా నేను కమ్మీనిస్టునే!" అన్నది అవ్వ.

# గుడ్డిగాడిద రాజులు

(పధ్నాలుగోనాటిరాత్రి. అవ్వచెప్పినకథ.)

ఆరాత్రి కథ మొదలు పెట్టబోయేసరికి పొద్దు బోయింది. అయినా పిల్లల్తో సహా అందరూ కథ వినాలనే పట్టుదలతో మేలుకొనే వున్నారు. తాను చెప్పే కథలపట్ల వినేవారు చూపే యీశ్రద్ధని చూసి అవ్వ చాలా సంతోషించింది. వుత్సాహంతో దగ్గుతూ అవ్వ కథ ఆరంభించింది:

పూర్వకాలంలో పతన పురంఅనే నగరాన్ని పాపికేతుడు అనే రాజు యేలుతావుండేవాడు. వుంటే—ఏంజరిగిందంటే, అతనిభార్యపేరు నిక్కులపల్లి. అయితే, పాపం ఆయిద్దరిక్కీ నలభైయేళ్ళవయస్సువచ్చినా—సంతుకలగలేదు. అందుకోసమని యెన్నో నోములునోశారు. యెన్నోవ్రతాలు పట్టారు; యెన్నో తీర్థయాత్రలుచేశారు. యెంతమందిబ్రాహ్మలకో గోదానం భూదానం వంటివి చేశారు. యెన్నిచేసినా— అదేం ఖర్మమోగాని సంతానం మాత్రం కలుగలేదు.

మరి యేంచేసేటట్టు? రాజ్యమా చాలాపెద్దది; తాము చూస్తే ముసలివాళ్లు అయిపోతున్నారు. మరి వారసులా యీ యిద్దరూ యెప్పుడు చస్తారా, యెప్పుడు తామా రాజ్యం మింగుదామా అని కాచుకొనివున్నారు.

అట్లాంటప్పుడు వారేం చెయ్యగలరు? యిదంతా తాము పూర్వజన్మంలో చేసుకొన్న పాపఫలం అను

కొంటూ, సరిగా అన్నపానాదులు ముట్టకుండా, నిద్రనేది లేక, తమలో తామె కుమిలి కుళ్లిపోతావున్నారు.

అదట్లావుండగా—వొకనాడు పాపికేత మహారాజుగారు నిండుకొలువు తీర్చివుండగా, యెక్కణ్నుంచో వొక మహాయోగి వచ్చాడు. ఆ మహాయోగిని చూడగానే అందరూ గభాలున లేచి నుంచున్నారు. రాజుగారు అతడికి యెదురువెళ్ళి తీసుకొచ్చి తన సింహాసనంపక్కన కూచుండబెట్టుకొన్నారు.



అప్పుడు రాజుగారు, 'తమరు వచ్చినకార్యమేమిటో శెలవిస్తారా?' అని ఆ యోగిని అడిగాడు.

"మీపనిమీదే వచ్చాను." అన్నాడు ఆ మహాయోగి.

అదిగమనించి రాజుగారు కొలువుచాలించి అందర్నీ వెళ్ళిపొమ్మన్నాడు. అందరూ వెళ్ళిపోయారు. యిక రాజు గారూ ఆ యోగీ దిగబడ్డారు.

రాజుగారు ఆ సంగతేమిటో శెలవియ్యండనిఅడగ్గా అప్పుడా మహాయోగి యేమన్నాడంటే- "అయ్యా, మీకు వచ్చిన కష్టమేమిటో నాకు తెలుసు. నేను మహాయోగిని. హిమాలయా పర్వతాల్లో వుండి తపస్సు చేసుకొంటూ వుంటాను. మీ బాధ నా దివ్యదృష్టిద్వారా గ్రహించి యిట్లా వచ్చాను. మీరు సంతానంలేక భాదపడుతున్నారు. కాని అందుకుగల కారణమేమిటో మీకు తెలియదు. పూర్వ జన్మలో మీకొక శాపమున్నది. ఆ శాపకర్మవల్ల మీరు యిట్లా యీనాడు అనుభవించాల్సివస్తున్నది...." అన్నాడు యోగి.

"అయితే మమ్మల్ని యేం చెయ్యమంటారో శెల వియ్యండి" అన్నాడు రాజుగారు.

"చెప్పుతా గాని మీరు తప్పకుండా చేస్తారా?" అని అడిగాడు యోగి.

తప్పకుండా చేస్తానన్నాడు రాజు.

సరేనని ఆయోగి యేమిచెప్పాడంటే-" మీకు శాప యోగం వున్నదని చెప్పనే చెప్పాను. అందువల్ల, అందుకు విరుగుడుగా మీరు చెయ్యాల్సిన దొక్కటి వున్నది. అదేమిటంటే- మీకు యీ భార్యద్వారా సంతానం కలగదు. రెండో

భార్యని చేసుకొనితీరాలి. ఆమెగూడా యెటువంటి రాజుగారికుమా'ర్తె అయివుండాలో తెలుసా! యేరాజుగారైతే తలంతా గొరిగించుకొని, నెత్తిమీద సున్నపుబొట్లు పెట్టించుకొని, గుడ్డిగాడిదమీదయెక్కి, మీ దగ్గరికి వచ్చి తన కుమార్తెని యిస్తానంటాడో ఆ రాచకన్యని గనుక నువ్వు చేసుకొంటే సంతానం కలుగుతుంది. ఆతర్వాత యేం చెయ్యాలో నేను చెప్తాను." అన్నాడు.

అదివిని రాజుగారికి ఆశ్చర్యంవేసింది. 'నెత్తిమీద సున్నపుబొట్లు పెట్టించుకొని గుడ్డిగాడిదమీద యెక్కివచ్చే రాజు యెవడన్నా వుంటాడా స్వామీ?'' అని ఆ యోగిని అడిగాడు రాజుగారు.

అప్పుడు యోగి యేమన్నాడంటే— "నీకెందుకు యిన్నిమాటలు? నువ్వు నేనుచెప్పినట్లు దేశదేశాలు చాటింపు వేయించు. అంతగా యెవరూ రాకపోతే తర్వాతసంగతి నేను చూస్తాను.'' అన్నాడు.

యింకేం? సరేనన్నాడు రాజుగారు. ఆమర్నాడే దేశదేశాలకీ తనభటుల్ని పంపించి ఆవిషయం చాటింపు వేయించాడు. అంతేగాదు. ఫలానారోజున రావాలనిగూడా గడువుపెట్టించాడు. గడువురోజుకోసం రాజుగారు తహతహ లాడుతున్నాడు.

అట్లా జరగ్గా జరగ్గా, యింతలో, గడువురోజు రానే వచ్చింది. ఆరోజున రాజుగారు చక్కగా అలంకారం

చేసుకొని తనమేడమీద ఆ మహాయోగితోసహా యెక్కి రాజవీధివైపు చూస్తూ నుంచున్నాడు.

యెంతసేపు జూసినా రాజవీధిలో మామూలు మనుషులు తప్పితే తామనుకొన్నట్లు యితరులెవ్వరూ కనిపించలేదు.

"యిదేమిటి యోగిగారూ?" అంటాడు రాజు.

"ఫరవాలేదు. కాసేపు ఆగండి." అంటాడు యోగి.

అప్పుడు రాజుగారికి అనుమానమేసి ఆ యోగిమీద మహాకోపం వచ్చింది. వచ్చి యేమన్నాడంటే- "యిదుగో నువ్వుచెప్పినట్లు యేరాజైనా రాకపోతే రేపు కరకర బారెడు పొద్దెక్కేసరికి నీతలదీయించి నా కోటకొమ్మకు కట్టిస్తాను." అన్నాడు.

సరేనన్నాడు యోగి.

ఆపర్నే యేంజరిగిందంటే—గడువు యింకా కొంచెంసేపు వుందనగా, పరాకుగావున్న రాజుగార్ని పలకరించి "అదుగో అటు చూడండి." అన్నాడు యోగి.

చూస్తే యేమున్నది ! ? ? ?

పెద్దపెట్టున రాజవీధినిండా గుడ్డిగాడిదలు! వాటిమీద తలలు నున్నగా గొరిగించుకొని కూచున్నరాజులు!! అబ్బా, వొకటే గాడిద అరుపులు !!!

అవి గుడ్డిగాడిదలు అవటంవల్ల కళ్ళు సరిగా కనపడక ఒకదానితో వొకటి ఢీకొట్టుకొంటూ వున్నయ్యి;

యెగిరెగిరి వెనకకాళ్ళతో తన్నుతున్నయ్యి. ఆ తన్నులకి కొందరురాజుల పళ్లు వూడినయ్యి; కొందరి ముక్కులు పగిలినియ్యి. అంతా నానారభసగాను వున్నది.

"అయితే, అవ్వా, అంత నీచమైనపనిని రాజ్యమేలేరాజులు యెట్లా చేశారు?" అని అనుమానంగా నేను అడిగాను.

"నాయనా, నువ్వు యెరగనిది యేమున్నది? డబ్బు గడ్డినిగూడా తినిపిస్తుందని నీకు తెలుసయ్యె, మరి అట్లాంటప్పుడు వొకగొప్పరాజ్యంయేలేరాజు తమ అల్లుడౌతాడంటే నానాగడ్డీతిని రాజ్యాలేలే రాజులు ఆపని చేశారంటే అందులో వింత యేమున్నదీ?" అని అవ్వ సమాధానం చెప్పి, తనకథ సాగించింది:

ఆఁ, యికవిను. ఆపర్నే యేంజరిగిందంటే—యిట్లా గుడ్డిగాడిదలమీద యెక్కివచ్చే వారిని చూడగా రాజుగారికి పొట్ట చెక్కలయ్యేంత నవ్వు వచ్చింది. కాని, వెంటనే గుండెలో రాయిపడింది.

యెందుకో తెలుసా? తాను చాటింపు వేయించేప్పుడు వొక్క రాజన్నా యిందుకు సిద్ధమవుతాడా అని రాజు అనుమానించాడు. కాని యిప్పుడు కొన్నివందలమంది రాజులు గుడ్డిగాడిదలమీదయెక్కి బయలుదేరారు. మరి తన వాగ్ధానం ప్రకారం యేంచెయ్యాలి? యింతమంది రాజుల

కూతుళ్ళని తాను యెట్లా పెళ్ళిచేసుకోగలడు? తనకి కావాల్సింది వొక్కతేగందా!

"యేమి మహాత్మా! యేం చెయ్యమంటారు మరి?" అని రాజుగారు ఆ యోగిని అడిగారు.

అప్పుడా యోగి బాగా ఆలోచించి, "మీకొచ్చిన భయం యేమీ లేదు. మీరు వూరికినే చూస్తూ వుండండి. తక్కినపని నేనుపూర్తిచేస్తాను." అని అభయంయిచ్చాడు.

అందుకు రాజుగారు సరేనన్నాడు. అప్పుడు యిద్దరూ మేడదిగి కొలువుకూటంలోకి వచ్చారు.

ఆ కొలువుకూటంలోకి అప్పుడే ఆ రాజులు వచ్చారు. ఒకటే గాడిద అరుపులు చెవులు చిల్లులు పడేట్లు!

"సరే. మీరంతా గాడిదలనుంచి దిగండి." అన్నాడు యోగి.

అందరూ దిగారు.

"నేను కొన్నిప్రశ్నలు అడుగుతాను వాటికి సమాధానంగా మీలో యెవరు సరిగా పనిచేసి చూపుతారో, వారికుమార్తెని రాజుగారు చేసుకొంటారు." అన్నాడు యోగి.

అందుకు భేష్‌భేష అన్నారు సున్నపుబొట్లురాజులు.

"మీలో గాడిదకాళ్లుపట్టుకొని- రాజునైన నేను యీ గుడ్డిగాడిదకంటే కనాకష్టం- అని యెవరంటారు?" అని అడిగాడు యోగి.

అందుకు సమాధానంగా ఆ రాజులంతా తమ తమ గాడిదలకాళ్లు బట్టుకొని ఆమాటలు అన్నారు.

యిదిజూసి పాపికేతువురాజు గుండెలో మళ్ళీ వొక బండరాయి పడింది. యేమీ ఫరవాలేదన్నట్లు యోగి సైగ చేసి మళ్ళీ ఆ రాజుల్ని యేమడిగాడంటే- "మీలో యెవరు రాజునైనా వెనకజన్మలో కుక్కని— అని అంటారో ఆయనకుమాత్రేని మా రాజుగారు పెళ్ళిచేసుకొంటారు."

అప్పుడా రాజులంతా నేను కుక్కనంటే నేను కుక్కనని భౌ భౌ మని మొరగటం మొదలెట్టారు కొలువు కూటమంతా కుక్కల అరుపుల్తో నిండిపోయింది. వినలేక రాజుగారు చెవులు మూసుకొన్నారు. ఆ యోగి వారిని మొరగటం ఆపమని సైగచేసి మళ్ళీ యేమన్నాడంటే- "మీలో యెవరైనా— రాజునైననేను నారాజ్య మంతట్లోకి నీచాతి నీచుణ్ణి; అతి నీచానికి వొడిగట్టితేగాని నారాజ్యం నిలవదు- అని అనండి. వారికూతుర్ని...."

అని యోగి యింకా యేమేమో చెప్పబోతుండగా ఆరాజులు అడ్డుతగిలి, "స్వామీ! మాచేత యింకా యెన్ని పనులు చేయిస్తారండీ?" అని అడిగారు.

"అయ్యో. అదేమన్నమాట? నేనుచెప్పే పనులన్నీ మీరు రోజూ చేసేవేనయ్యో. అయినా అడిగారు గాబట్టి

ఈప్రశ్నతో ఆపేస్తున్నాను. హూం, యిక కానివ్వండి." అన్నాడు మహాయోగి.

సరే, ఆప్రశ్నే, ఆరాజుల్లో ప్రతివాడూ "నారాజ్యంలో కల్లా నేనే నీచాతి నీచుణ్ణి...." అన్నారు ఒక్కసారే.

యిదంతా చూసి ఆమహాయోగికి శంకపట్టుకొన్నది. తనకూతురునిచ్చి యీరాజ్యం కాజెయ్యటానికి యెంత నీచమైనా అనుభవించటానికి యీరాజుల్లో ప్రెతివాడూ సిద్ధంగా వున్నాడు. అయితే మరి పాపికేతు మహారాజు యిందులో యెవరిపిల్లని చేసుకొనేట్లు? అని ఆయోగిశంక.

యిక రాజుగారు యేమి ఆలోచించారంటే- "వారే వారే, వీళ్ళల్లో ప్రెతివాడూ యెంతనీచానికైనా వొడిగట్టి, తనకూతుర్నినాకిచ్చి పెళ్ళిచేసి, నారాజ్యం మింగాలని చూస్తున్నాడు. మరి యిట్లాంటప్పుడు యిందులో నాయిష్టంవచ్చిన వాడికూతుర్ని చేసుకొంటే! వీళ్ళే యింత నీచులైతే వీళ్ళకి పుట్టిన కూతుళ్ళెంత నీచులై వుండాలి? రేపు ఆకూతురికీ నాకూ పుట్టబోయే కొడుకెంత నీచుడవుతాడో!! అంతేగాక నేనే పరమనీచుణ్ణి. దేముడి పేరుతో, దెయ్యాల పేరుతో, సైన్యం వుంచుకొని, కుట్రల్తో మోసాల్తో రాజ్యం యేలుతుంటిని. కనక మాయిద్దరికి పుట్టబోయేవాడు పరమన్నర నీచుడౌతాడు గందా! అట్లాంటప్పుడు నాకీ పెళ్లి యెందుకు, పెటాకు లెందుకు? వెనక నేనెటువంటివాణ్ణో వీళ్ళకి చెప్పేస్తే వీళ్ళపీడ వదిలించుకోవచ్చుని" రాజుగారు అనుకొన్నాడు.

అనుకొని ఆ గాడిదరాజుల్తో యేమన్నాడంటే—"అయ్యల్లారా, మీరు చాలా శ్రమపడి వచ్చినందుకు చాలా సంతోషం. కాని ఒక్కసంగతి, అదేమిటంటే— ఈమహా రాజ్యానికి మహారాజునైన నేనులక్షగాడిదలకంటే కనాకష్టం మీకంటేషుందే నేను పూర్వజన్మంలో కుక్కని. యీ జన్మలో ప్రపంచంలో అందరికంటే నీచాతి నీచుణ్ణి, అందువల్ల, నాకు మీరూ వద్దు; మీపిల్లావద్దు." అన్నాడు.

దాంతో ఆ రాజులంతా తెల్లమొఖాలు వేసి తమగాడిదల్ని యెక్కి దేముడా అంటూ తిరిగి వెళ్లిపోయారు.

## చదువు సంధ్యలు

(పదిహేనోనాటిరాత్రి అవ్వచెప్పినకథ.)

అవ్వమనమడు వాకడు యెక్కడో మిలిటరీలో వున్నాడట. ఇవాళ అక్కణ్నుంచి ఓ వుత్తరం వచ్చింది. అవ్వ ఆవుత్తరం తీసుకొచ్చి, "నాయనా, యిది కాస్త చదివిపెట్టవోయ్." అన్నది.

ఆవుత్తరం యింగ్లీషులోవుంది. ఆ భాషమాత్రం అర్ధాన్నంగావుంది.

దానిమీద నా కనుమానం వచ్చి, "అవ్వా, నీ మనమడు యేంచదివాడూ?" అన్నాను.

"నా మనమడా? యేంచదవకేం? యప్పే చదివాడు. యిప్పుడు మిల్టరీలో ఆపేసరు. అందులో చదవలా?" అని అడిగింది అవ్వ.

అవ్వ యేమన్నా నొచ్చుకుంటుందేమోనని సందేహిస్తూనే, "అవ్వా, యీయన యప్పేదాకా చదివినట్టులేదే?" అన్నాను.

"అయ్యో, చదవకేం? చదివాడు...." అని అవ్వ కాసేపాగి "వొహో, అదా నువ్వనేదీ! రాత సరిగా లేదంటావ్. అంతేగా! ఆమాట సూటిగానే అనరాదూ, నా దగ్గిర నీకేంభయం? నువ్వు నామనమడికంటే యెక్కువేరా, నాయనా. ఆఁ యీకాలప్పుచదువులు యెరగవూ? వానా కాలపు మనుషులూ, వానాకాలపు చదువులూనూ!" అన్నది.

"అయితే అందరూ అంతేనంటావా?" అన్నాను.

"అందరూనని నేనెట్లా అంటానూ? నా కామాత్రం తెలవదంటావా? కాని, మొత్తంమీద యీకాలపు చదువసంధ్యలు అట్లావున్నయ్యి. ఆఁ మాటలోనే గెప్తికొచ్చిందొక కథ. ఆన: చెపుతాలే" అన్నది అవ్వ.

రాత్రికి అందరం భోజనాలుచేసి తీరిగ్గా కూచున్నాక అవ్వ కథమొదలుపెట్టింది; నేను వూఁకొట్టుతున్నాను.

ఈ కథ జరిగి ఎన్నాళ్లోకాలేదు; మొన్నీమధ్యనే జరిగింది. అదీగాక యిట్లాంటివి మనదేశంలో చాలాచోట్ల జరుగుతానేవున్నయ్యి.

ఆఁ యిక అసలుకథ; వొకపట్నంలో వొక హైస్కూలు వున్నది. దాని హెడ్‌మాస్టరుపేరు సరాసరి శర్మ. ఆయనఅసలుపేరు అదిగాదులే. రామశర్మ.

మరి యీపేరు యెందుకొచ్చిందంటే- ఆయనది గిజినిపట్టు యేమాటఅంటే ఆమాట చెల్లించుకొనేవాడు. అన్నమాటకి తిరుగులేదు. అది మంచిదైనా చెడ్డదైనా తన పంతమే పంతం. సరాసరిగా ఆయనచెప్పిందే జరిగి తీరాలి. అసలు ఆయన స్కూలులో బయలుదేరితే సరాసరి యింటికి పోవాలిసిందే; మధ్యలో ఆగడు. అట్లాగే యింటి వద్ద బయలుదేరితే సరాసరి స్కూలుకి రావాలిసిందే. ఆయన యేదిచేసినా సరాసరే. అందువల్లనే యే పెంకి ఘటమో ఆయనకా మారుపేరు తగిలించాడు. ఆపేరేగాక ఆయనకి బరాబరిభొట్లు, యేకచూపుఅవధాని, ముక్కుసూటి శాస్త్రుర్లు- అని యింకా వున్నాయిపేర్లు. కాని, అన్నిటికంటే బాగా వాడుకలోకొచ్చింది సరాసరిశర్మ.

స్కూలుగోడలనిండా, నల్లబల్లలమీదా. ఆఖరికి పిల్లలుకూచునే బెంచీలనిండా యీ పేర్లే!

యీ సరాసరిశర్మ అనేది యెంతవాడుకలోకొచ్చిందంటే—ఆపట్నంలో ఆపేరు తెలిసినంతమంది యిక యేపేరునీ యెరుగరు! రామశర్మ అంటే యెవరికీ తెలవదు; సరాసరిశర్మ అంటే యెవరో అందరూ చెప్తారు.

శర్మగారికి యీసంగతులన్నీ తెలుసు. అయినా ఆయన కా పేరుతో పిల్చినా కోపంవచ్చేదికాదు. క్లాసులోకి తానురాగానే నల్లబల్లమీద పెద్దఅక్షరాలతో సరాసరిశర్మ అవి రాసివుండటం చూసి, "వొరేయ్, యీపొద్దూ నానామం జపిస్తే మీకు వచ్చిచచ్చేదేముందిరా? పాఠాలువల్లిస్తే లాభం; ప్యాసవుతారు. అప్పుడు మీకు నాకు అందరికీ లాభం!" అని పిల్లల్తో అనేవాడు. అంతేగాని అలా రాశారని పిల్లల్ని కొట్టటంగిట్టటం- చాలామందిపంతుళ్లకిమల్లే- చేసేవాడుగాదు

ఇట్లాగని శర్మగారు పిల్లలకు అలుసుయిచ్చేవాడని అనుకోవద్దు. పిల్లలవిషయంలో ఆయన క్షమించి వూరుకొనేది ఆవిషయంలో మాత్రమే. తక్కినవాటిల్లో చాలా పట్టుదలగా వుండేవాడు.

వొకనాడు సరాసరిశర్మ తనయింటివరండాలో కూచుని యేమిటోకాగితాలు తిరగేసుకొంటున్నాడు. బజారు తలుపు దగ్గరగా వేసివున్నది.

ఆయన అట్లా పనిలోమునిగివుండగా వాళ్ళ ఐదో కుఱ్ఱాడు తనపాఠం వప్పజెపుతానంటూ వచ్చాడు. ఆరో కుఱ్ఱాడు అణా యివ్వమంటూ వచ్చాడు. కూరగాయలు తెప్పించమంటూ యింట్లోంచి భార్య కేకవేస్తున్నది. అదే సమయాన సంగీతంనేర్చుకొంటూన్న పొరుగింటివార

మ్మాయి సా రి గా మా అంటూ హార్మోనిమోగిస్తూ కంఠం విప్పింది. దానికి శ్రుతి గానా అన్నట్లు శర్మగారి పాలుతాగె పిల్ల గుక్కబట్టి ఏడున్నరశ్రుతి యెత్తుకొన్నది.

యికజూడు శర్మఅవస్థ! యేమనిచెప్పేది?

"వారే మీశ్రాద్ధం, మీకందరికీ నేను పనిచేసుకొనేప్పుడు తీరిందట్రా?" అని అందర్నీ విదిలించికొట్టేశాడు. పాలులేని బక్కకుక్క తనపిల్లల్ని కసురుకొన్నట్లు.

వాళ్లు తండ్రి కోప్పడినపుడు కాస్త వెనక్కితగ్గటం, ఆతర్వాత మళ్ళీ మొదలుకుయెత్తుకోటం చేస్తున్నారు. శర్మ పని వీసమంతగూడా సాగటంలేదు. అణాయిమ్మన్న ఆరో కుర్రాడు తండ్రికూచున్నకుర్చీకాలు వాటేసుకొని యెంత కసిరికొట్టినా ససేమిరా అంటూ మొరాయించాడు.

ఆసమయంలో బజారుతలుపు కిరకిరమన్నది. పొట్టిగావున్న వొక పెద్దమనిషి తలుపుతోసుకొని లోపల కొచ్చి శర్మకి నమస్కారంచేశాడు.

యిక తనుపనిచేసుకుయేడ్చినట్లే యీ గొడవలోనని అనుకొన్నప్పటికీ, తనవిసుగుని పైకి కనపడనీయకుండా మర్యాదగా "రండి, కూచోండి" అన్నాడు శర్మ.

ఆ పొట్టిమనిషి వొకకుర్చీలో కూచున్నాడు.

"తమ రెక్కడా చూసినట్లు జ్ఞాపకంలేదు" అన్నాడు శర్మ.

"అవున్లెండి. మాది గుంటూరుజిల్లా. తమర్నిచూసి పోదామని వచ్చా" నన్నాడు ఆ పొట్టిమనిషి.

పోతాడేమో యిక తన పనిచేసుకోవచ్చని శర్మ కొంతసేపు మౌనంగా వూరుకొన్నాడు. కాని, ఆ పెద్ద మనిషి యెంతసేపటికీ పోకపోయేసరికి వీడెవడో ఖాతా ఖానీకి వచ్చినట్లున్నాడు, యిక యెట్లాగూ తప్పదని శర్మ తన చేతిలోవున్న కాగితాలు కిందపెట్టేసి—

"యేమిచూస్తారు మాజీవితం! యిదుగో యిట్లా వున్నది!" అని శర్మ తానే సంభాషణ ప్రారంభించాడు.

"దానికేమొచ్చెలెండి" అని ఆ పెద్దమనిషి యిక నేంమాట్లాడాలో తెలవక వూరుకొన్నాడు.

శర్మ యిక చాటభారతం యెత్తుకొన్నాడు: "ఆ కాలమూ, అదీ అదంతా వేరు. యీకాలపు తీరుతెన్నులు వేరు. యెంతవరకో యెందుకు? చదువులసంగతే చూడండి" అని యింకేమిటో చెప్పబోతుండగా, కుర్చీ పట్టుకొని కూచున్నకుర్రాడు యెవరో పొరుగుపెద్దమనిషి వుండటంవల్ల యిక తనతండ్రి కొట్టడనీ, కాబట్టి యిదే మంచిసమయమనీ సందుజూసుకొని అణా యిమ్మంటూ పెద్దగా గొంతెత్తి యేడ్పులంకించుకొన్నాడు. శర్మ నివ్వెరపోయాడు.

యింతలో ఆ పెద్దమనిషి మర్యాదకోసం "యిదుగో అబ్బాయ్" అని, శర్మ యెంతవద్దంటున్నా వినిపించు కోకుండా, ఆకుర్రాడిచేతులో వొక రూపాయి . పెట్టగా వాడు గంతేస్తూ లోపలికి పోయాడు.

"యిదుగో, యీకాలపు వెధవలు యింతేనండీ. కని పెంచిన తల్లితండ్రుల్ని పీక్కుతినటంతప్పితే వొక్క అక్షరంముక్క రాదుగందా! తల్లిదండ్రులేమో వీళ్లు చదువు కొని, వుద్యోగాలుచేసి, తమని వుద్ధరిస్తారని యీవెధవల్ని బడికిపంపటం: మరి యీవెధవలేమో బడిలో ఆ పంతులు చెప్పేదేమిటో వినకుండా నానాగోలా చేసి తిరగటం, ఆడ పిల్లల్ని అల్లరిచెయ్యటం, పరీక్షలొచ్చినప్పుడు కాపీలుకొట్ట టం. అట్లా స్కూలుఫైనలువరకూ దేకటం, అక్కడ తప్పేట్లుంటే మార్కులు వేయించుకొని ప్యాసుగావటం, యింక చదివో చదవకో వుద్యోగంలోకి యీడవటం, ఆ వుద్యోగంలో వుత్తరమైనా రాయటం చాతగాక మొత్తు కోటం! యిదేగా వరసా! ఆఁ, యీమధ్య ప్రయివేట్లువచ్చి నయ్యి. దానికి యెక్కడలేనిడబ్బు తగలెయ్యటం. అక్కడ మాత్రం నేర్చుకొనియేడ్చే దేమున్నది? యిదేగదండి వరస!"

"అంతేలెండి మరి. యీకాలపు తీరేఅంత!" అన్నాడు ఆ పెద్దమనిషి.

తను చెప్పినదాన్ని వొప్పుకొనేమనిషి ఒక్కడన్నా కనిపించినందుకు ఆ పెద్దమనిషిని మనసులో మెచ్చుకుంటూ శర్మ మళ్లీ ఆరంభించాడు—

"అంతగాక యీకాలప్పుచదువులు యింకేమున్నయ్యండి? యీ వెధవలు చదివియేడవక మార్కులు రాకపోతే అదిమా తప్పుట! వాళ్ళు చదవందే మే మేంచేస్తాం? పంతుళ్లు చెప్పటంలేదని వంకబెట్టేవాళ్ళేగాని, పిల్లలు చదవటంలేదని అనేవాడున్నాడా? యీమధ్య విద్యార్థిసంఘాలు వచ్చినయ్యి. వాళ్ళయినా యీసంగతి యెత్తుతారుగందా అనుకొన్నాను. కాని, వాళ్లు జీతాలూ, బానిసవిద్యావిధానం అనటమే గాని, విద్యార్థుల్లో సుశిక్షణ లేకపోవటాన్ని అదేమిరా అన్నవాడే లేడు! యేమంటారు? యింకా దేశం యేంబాగుపడియేడుస్తుంది చెప్పండి?" అన్నాడు శర్మ.

నిజమేనండి. అంతా యేమిటోగా వున్నది." అన్నాడు ఆ పెద్దమనిషి.

ఆఁ, అన్నట్టూ— యీమధ్య సరైనకుర్రాడు నాకొకడు కనిపించాడు. వాడు విద్యార్థిఫెడరేషనులో పనిచేసేవాడట. విద్యార్థులకి రాజకీయాలెందుకురా అని మొదట్లో వాణ్ణి కూకలేశాను. అయితే, పాపం, వాడు చాలా కుదురైనవాడు. బాగా చదివేవాడు. కాని, యింగ్లీషులో మార్కులు వచ్చేట్లులేవు. వాడితండ్రి బాగా డబ్బుగలాడు.

మార్కులు వేయించ కొస్తానన్నాట్ట. అప్పుడా కుర్రాడు యేమన్నాడో తెలుసాండి? ఆపనిచేస్తే వురిపోసుకొనిచస్తా నన్నాడు! అదుగో, అందరూ అట్లా వుంటే, దేశం యెప్పుడో భాగుపడేదండ్డీ!" అన్నాడు శర్మ.

"అవునవును" అన్నాడు ఆ పొట్టిమనిషి.

"తమరువచ్చిన పనేమిటో శెలవిస్తారా? యింత వరకూ ఆసంగతి అడగటమే మరిచిపోయాను" అన్నాడు శర్మ. "యేమీలేదు, తమ రేమీ అనుకోకుండావుంటే చెబుతా" నన్నాడు పొట్టిమనిషి.

"దివ్యంగా చెప్పండి. యేమీ అనుకోను"

"యేమీలేదండి. మావాడొకడు స్కూలుఫైనలు పరీక్షకి కూచున్నాడు. వాడికి 20 వేలు కట్నం యిచ్చేట్లు న్నారు. అయితే పరీక్షలో తప్పితేమాత్రం లాభంలేదు. వాడికి యింగ్లీషులో లోటు. ఆ పేపర్లు తమదగ్గరకొచ్చి నియ్యని విని వచ్చాను. మీరడిగినంతా యిస్తాను. ప్యాసు మార్కులుమాత్రం వెయ్యండి, చాలు." అన్నాడు పొట్టి మనిషి.

శర్మ ఆశ్చర్యంతో "అయితే నేను యిందాకటి నుంచీ చెప్పింది చెవిటికి శంఖంవూదినట్లయిందన్నమాట! అన్నీ నిజమేనని వొప్పుకొంటిరే, నేను మాట్లాడుతుంటే! అంతే మరి. తనదాకావస్తే అంతే మరి. కాలం అలాంటిది!

మీరు లక్షరూపాయలిచ్చినా నేను మార్కులు వెయ్యను!” అన్నాడు.

“తమ రలా శెలవిస్తే నేనేంచెయ్యగలను చెప్పండి? నేను చాలా యిదిలో వున్నాను. 20 వేలకట్నం! అది చేదాటిపోతే యిక మావాడికి మళ్ళీ ఆ ఛాన్సు రాదు. మీ కాళ్ళుపట్టుకొంటా.” నన్నాడుపొట్టిమనిషి.

“మీరు యెన్నిజెప్పినా నేను వినను. లాభంలేదు” అన్నాడు శర్మ.

యింతలో యెవరో యిద్దరు లోపలకొచ్చారు. మామూలుమర్యాదలన్నీ అయినాక, ‘యేంపనిమీదొచ్చారు?’ అనడిగాడు శర్మ—

“అయ్యా, తమరు యెరగనిదేమున్నది? మా కుర్రి వాడొకడున్నాడు, యీసంవత్సరం స్కూలుఫైనలుపరీక్షకి కూచున్నాడు. కాని - ఖర్మంగాలి-యింగ్లీషు బాగా రాయలేదట. తప్పుతాడట, తప్పాడంటే యిక తోటికుర్రాళ్ళంతా నవ్వుతారు, నేను యేరైలుకిందో పడి చస్తాను, మార్కులు వేయించుకొస్తే సరేసరి లేకపోతే ఖాళీయేనని వాడు భీష్మించుకు కూచున్నాడు. అయ్యా, వాడు వొక్కడే బిడ్డ. మాకు యెంతో ఆస్తివున్నది. కాని, యేం లాభం? మీరు కోరినధనం యిస్తాను. ఆ మార్కులు వెయ్యండి.” అని ఆ వచ్చినవారిలో వొకడు అన్నాడు.

"యింక చెప్పేదేమున్నది? నేనూ ఆపనిమీదే వచ్చానండి. మావాడిముత్తవతల్లి వొకర్తె వున్నది. ఆమె దగ్గర బోలెడంత డబ్బువున్నది. మావాడు యీసంవత్సరం పరీక్షలో తప్పకుండా ప్యాసైతే ఆ డబ్బంతా యిచ్చి లక్షాధికారికూతురైన తనమనమరాలిని తీసుకొచ్చి పెళ్ళిచేస్తానంటున్నది యిప్పుడా ముత్తవతల్లి జబ్బుతో మంచం యెక్కివున్నది. ఆవిడ చావకముందే వారసులంతా రాబందులకిమల్లే వచ్చి కాచుకొని కూచున్నారు. యిక ఆవిడ యెంతోకాలం బతకదు. చచ్చిపోయిందా యీ మాపని సున్నాయే లేదూ, మావాడు తప్పినా యిక మానోట్లో మట్టె! అందువల్ల తమరు దయచేసి ఆమార్కులు వేసి పుణ్యంకట్టుకోండి" అని రెండోమనిషి అన్నాడు.

అంతా విని 'నేనువొక్కమార్కుగూడావెయ్య'నని శర్మ ఖండితంగా చెప్పివేశాడు.

అప్పుడా ముగ్గురూ చింతాక్రాంతులయ్యారు. లోకంలో న్యాయం లేదా ధర్మంలేదా? వుంటే యీ హెడ్ మాస్టరు యింత అన్యాయంగా, యింత అధర్మంగా మాట్లాడేవాడేనా!

తమగతి, తమపిల్లలికివచ్చే కట్నాలగతి యేంగావాలి? బూడిదలోపోసినపన్నీరు అవవలసిందేనా!

తమనిపుట్టించిన దేవు దేమయ్యాడు? దేముడికన్నా జాలిలేదా? పిల్లల నెందుకివ్వాలి? యిచ్చాడుపో—యింత ఖర్చుపెట్టి చదివిస్తే యింగ్లీషులో మార్కులురాకుండా యెందుకుచెయ్యాలి? చేశాడుపో — పరీక్షలోతప్పినా ఆ కట్నాలకన్నా వచ్చేట్లు యెందుకుచెయ్యలేదు? తాము వచ్చేప్పుడు వారం, వర్జం, తిధీ, నక్షత్రం చూసివచ్చారే! పైగా తమకోర్కె తీర్చితే కొబ్బరికాయలుకొడతామన్నారే? అందాకా యెందుకు? అంతకుముందు యెన్నిమొక్కులు మొక్కలేదు; యెన్ని కొబ్బరికాయలుకొట్టలేదు? 'దేముడికి యింత జాలిలేకుండాపోవాలా?

పోనీ, దేముడు యింకొక పనిచేసినాపోయేదిగా! అదేమిటంటే-అసలీ హెడ్‌మాస్టర్ని పుట్టించకుండావున్నా పోయేది. పుట్టించినా, యీసంవత్సరం యింగ్లీషుపేపర్లు చెప్పితేవి నేటటువంటి సుగుణవంతుడిచేతుల్లో వేయించినా పోయేది!

అదీ యిదీ గాకుండా దేముడు తమని యింత మోసంజేస్తాడూ! అని ఆ ముగ్గురూ చాలా విచారించారు. అయినా యెందుకైనామంచిదని దేముడికి మరోసారి మొక్కుకున్నారు.

తర్వాత శర్మని మళ్ళీబతిమాలారు. శర్మ వినలేదు. యింకా యెక్కువడబ్బు యిస్తామన్నారు. లాభంలేక

పోయింది. యిక ఆగలేక అందులో వొకాయన...."నే నెవర్నో తెలుసా? యీజిల్లాబోర్డుప్రెసిడెంటు మా దగ్గర బంధువే. నిన్నేంచేస్తానో చూడు!" అన్నాడు.

అప్పుడు సరాసరిశర్మ యేమన్నాడంటే — "జిల్లా బోర్డు ప్రెసిడెంటుగాదు, ఆయనతాతయినా నాకు భయం లేదు! తెలిసిందా? కావాలంటే యివాళే రాజీనామా పారేస్తాను వెధవవుద్యోగం! !" అన్నాడు.

దాంతో ఆముగ్గురూ తెల్లమొఖంవేశారు. దానిమీద "మీరు మార్కులు వేసేదాకా మేము యిక్కణ్నుంచికదలనే కదలం!" అని హఠంవేసుకొని కూచున్నారు.

ఆతర్వాత యింకో యిద్దరుముగ్గురు వచ్చారు. వాళ్లూ మార్కులకోసమే వచ్చింది. యిక యీప్రవాహానికి అంతున్నట్లు లేదు. శర్మకి యేమీతోచలేదు. వూళ్ళో తన స్నేహితు డొకడున్నాడు. పూర్వకాలపుమనిషి; యీకాలపు చదువుల్నీ, పిల్లల్నీ బాగా విమర్శించేరకం. అతడివద్దకెళ్లి యేదైనా సలహాతీసుకొంటే మంచిదని ఆలోచించి, "యిప్పుడే వస్తానుండండి" అని వాళ్ళకి చెప్పి స్నేహితుడింటికి బయలుదేరాడు.

బయలుదేరితే యెక్కడా ఆగేరకంగాదని చెప్పాను. సరాసరి అక్కడికే గబగబానడిచిపోతున్నాడు. నడుస్తున్నాడన్నమాటేగాని, మనసంతా యీ మార్కుల వ్యవహారం

మీదనే వున్నది. బజారులో యెవరు తనవంక చూసినా మార్కులు వేయించుకొనే బాపతేనని భయపడుతున్నాడు.

యింతలో పోస్టుజవాను యితన్నిచూసి వెనకాల నుంచి "శర్మగారూ" అని పిలిచాడు. శర్మ వెనక్కి తిరిగితే యేమవుతుందో! పిలిచినవాడు మార్కులకోసంవచ్చిన రకమేమో!



అందుకని యింకా గబగబానడుస్తున్నాడు. తత్తర బిత్తరగా శర్మ యిట్లా నడవటంచూసి, పక్కనపోయేవాళ్లు విచిత్రంగా యితడివంక చూడమొదలెట్టారు. దాంతో శర్మకి మరీ ఆరాటం!

యెట్లాగైతేనేమి తనస్నేహితుడింటికి చేరుకొన్నాడు.

శర్మ గదిలోవుండగానే ఆ స్నేహితుడు, "మాట లోనే వచ్చావోయ్. నూరేళ్లాయుస్సు! నేనే నీవద్దకు వద్దా మనుకొంటున్నాను" అన్నాడు.

మార్కులకోసరం కాదుగందా! అనుకొన్నాడు శర్మ. యెబ్బే! తనస్నేహితుడు అలాంటిరకం గాదు; చాలా నీతిమంతుడు. ఆపని చస్తే చెయ్యడు.

యిద్దరూ కూచున్నాక శర్మ యేమన్నాడంటే— "హమ్మయ్య బతికానురా బాబూ....నీదగ్గిర కొకసలహా కొచ్చాను. యీపూట నావద్దకి ఐదారుగురు పెద్దమనుషులు వచ్చారు. బాగా ఆస్తివున్నవాళ్లు. తమకొడుకులికి యింగ్లీ షులో మార్కులురావట. నేను మార్కులు వెయ్యాలట. యెంత డబ్బు అడిగినా యిస్తారట. మార్కులువెయ్యక పోతే మాయింటోనుంచి కదలరట. వాళ్ళ కొంపలుమునిగి పోతాయట. నాసంగతి నీకు తెలుసుగందా? మనం కష్టపడి చదువుకొని ప్యాసయ్యాం. అంతేగాని, యిట్లా మార్కు లేయించుకొని కాదు. యింకా తిండిలేనిబీదాడికి మార్కులు వేసినా అదొక అందం. యెందుకంటే వాడు తప్పితే యిక ఆకుటుంబం యాడవాల్సిందే. అందుకుగూడా నేను వ్యతి రేకమేననుకో. మరి యీ డబ్బున్నవాళ్ళకి యిదేంరోగమో! సరేగాని నీ సలహా ఏమిటి?"

"నాసలహా యేమున్నది? మార్కులు వెయ్యటం మంచిదిగాదనుకో మార్కులు వెయ్యటమంటే పిల్లల్ని

పాడుచెయ్యటమేగదరా? పోయి పోలీసుకిపోర్టు యివ్వు. వాళ్ళే యీడుస్తారు యీపెద్దల్ని బయటికి!'' అన్నాడు స్నేహితుడు.

''మరి ఆ పోలీసులుగూడా యీధనికుల పక్కనే వుంటారుగదోయ్? కావాలంటే యీపెద్దమనుషులు వాళ్ళకి మేత పారేస్తారు. దాంతో గప్‌చిప్!'' అన్నాడు శర్మ.

''ఆమాటా నిజమే లోకంలో జరిగేదే అదిగామరి! అయితే ఒకపనిచెయ్యి. వేస్తానని చెప్పి పంపేసెయ్యి.'' అన్నాడు స్నేహితుడు.

అమ్మో, వాళ్ళు ఏంటారూ? వాళ్ళు చూస్తుండగానే మార్కులు వెయ్యాలోయ్?'' అన్నాడు శర్మ.

''సరే, వేసి, వాళ్ళుపోయినాక కొట్టేసెయ్యి.''

ఆ సలహా శర్మకి నచ్చింది. సరేనని వెళ్ళటానికి లేచాడు. ''కాదు, కూర్చోవోయ్, వెళ్లుదువుగానీ!'' అన్నాడు స్నేహితుడు. శర్మ కూచున్నాడు.

''నాదొక చిన్నపనివున్నదిరా బ్రదర్, మనం చిన్నతనంనుంచి స్నేహితులం, యెంతో స్నేహంగా బ్రతికాం, చూడూ, చేస్తావా చెపుతాను?'' అన్నాడు స్నేహితుడు.

''చెప్పు, చూద్దాం'' అన్నాడు శర్మ సందేహంగానే.

''యేమీలేదోయ్, యిదే, మా-బావమరది కొడుకుని యెరుగుదువుగా? వాడు అక్కడెక్కడో చదువుతున్నాడు. వాడి

పేపర్లుగూడా నీదగ్గిరకొచ్చినియ్యంట. చూడూ, యింగ్లీషులో కొంచెం పూర్ అని రాశాడు, బీదవాడు. కాస్త....'' అని స్నేహితుడు యింకా తానుచెప్పేది పూర్తిచెయ్యకముందే శర్మ గబగబా లేచి బజార్నపడ్డాడు.

అతని వెనకాలే స్నేహితుడు కేకవేస్తూ బయలు దేరాడు. అదిచూసి శర్మవిసురుగానడిచి, తప్పించుకోటాని కని వొకమంగలిషాపులో దూరాడు.

మంగలి యితడ్ని కుర్చీలో కూర్చోబెట్టి ముఖం వంక చూశాడు. గడ్డం గొరిగివుంది. అందువల్ల శర్మగారి తలగుడ్డతీసి చూశాడు. బట్టతల! అప్పుడు మీసాలవంక చూశాడు. బారుమీసాలు వున్నయ్యి. వోహో, మీసాలు తీయించుకొంటాడు గామాలునని "యేమండి, మీసాలు తీసెయ్యమంటారా? ఫ్రెంచికటింగుపెట్టమంటారా?'' అనడి గాడు మంగలి.

శర్మ యీలోకంలో లేడు. తన స్నేహితుడు యెక్కడవస్తాడోనని అతడికిఆరాటంగా వున్నది. పరాకుగా "యేదోవొకటిచెయ్యవోయ్." అన్నాడు.

ఆమీద మంగలి మీసాలు సాంతంతీసేస్తేబాగుండ దని ఫ్రెంచికటింగు చేశాడు. అది చూచకోకుండానే శర్మ యాదాలాపంగా డబ్బులిచ్చి బయటికొచ్చి, అటూయిటూ చూసి మళ్ళీబయలు దేరాడు.

కొంతదూరం నడవగానే మళ్ళీ వెనకాల స్నేహితుడి కేకలు వినిపించినయ్యి. యిక లాభంలేదని దగ్గరేవున్న వొక బూటుషాపులో కెళ్లాడు.

ఒకడు ఐదారు రకాల బూట్లు తెచ్చి శర్మముందు పడేశాడు. మంగలిషాపులోకి మల్లేనే మళ్లీ యిక్కడగూడా పరాకుగానే వుండి, వొకజత బూట్లు కొని, తొడుక్కుని, బయటికొచ్చి అటూయిటూచూసి, బయలుదేరాడు.

సరే, అపర్నే ఏంజరిగిందంటే—ఇంటిదాపులో కెళ్ళేసరికి వాకిట్లో ఎవరో అయివారుగురు మనుషులుండటం చూచాడు. ఇదేంపీడరా అని శర్మ పక్కసందులోబడి, దొడ్డివాకిలిని ఇంట్లోకి వెళ్ళాడు. శర్మ ఫ్రెంచికటింగ్, బూట్లు చూచి ఆయనభార్య విస్తుపోయి "ముసలితనంలో ఈ సోకులు కావాల్సొచ్చాయాండి! ఏమిటీ వేషం?" అని మళ్ళీ "సరే మాతమ్ముడొచ్చాడు ముందులోపలికిపదండి" అన్నది. లోపలకెళ్ళి, బావమరిదిని కుశలప్రశ్నలు వేశాక "యేమోయ్, వుత్తరంముక్కన్నా రాయకుండావచ్చావ్?" అనడిగాడు శర్మ.

"పనిమీదేవచ్చాను యిదుగో చూడు బావా! వాళ్ళు డబ్బు యిస్తానంటావుంటే వద్దంటున్నావంట యేమిటి? యెవణ్ణిచూసినా అందినమట్టుకు సంపాదించుకొంటావుంటే యిదేంపిచ్చయ్యా నీకూ? యివా శేదో జీతండబ్బులా తెస్తు

న్నావు గాబట్టి సంసారం జరుగుతోంది. రేపు నీ పిల్లల గతేంగావాలి?'' అన్నాడు బావమరిది.

''అది సరేలే. నువ్వొచ్చిన పనేమిటి?'' అనడిగాడుశర్మ.

''యేమున్నదీ? నాస్నేహితుడొకాయన వున్నాడులే. నాకు చాలా కావలసినవాడు. అతని ల్లుడి పేపర్లు నీదగ్గిర కొచ్చినయ్యంట. అందుకే వచ్చాను. మార్కులువేసి, మనం యేంచెప్పినా చేస్తాడు. ఇది మట్టుకు చేసితీరాలి బావా'' అంటూండగానే వక్కవూపులో వసారాలోకొచ్చి, అక్కడున్న పెద్దమనుషుల మీదుగాదూకి, తలుపుదీసుకొని బయటివాళ్ళనుగూడా దూసుకు పోయాడు శర్మ. అంతే ఆ మానవుడు మళ్ళి కనబడలేదు.

అని చెప్పి అవ్వ కథముగించి యింకా యిలా అన్నది—ఇవిరా నాయనా ఈకాలపుచదువులు!

---

# సులుసూత్రం

(పదహారోనాటిరాత్రి) అవ్వచెప్పినకథ.)

''అవ్వా, డబ్బుని తేలిగ్గా, సులుసూత్రంగా సంపాదించేమార్గం మేమన్నా వున్నదా? నేను యెంత చాకిరీచేసినా యెప్పటికాలు యిట్టిటేగా వున్నది,కాస్తచెప్పుదూ.''అన్నాను.

"మంచిప్రశ్నే అడిగావురా మనమడా! సరేగాని, డబ్బుని సులుసూత్రంగా, వ్రుటవుడియంగా సంపాదించాలంటావా? అయితే మీదొడ్లో భూమిలోపల లంకెలబిందెలేమన్నా వున్నయ్యేమో చూడరాదూ?" అన్నది అవ్వ.

"రెండు సంవత్సరాలనాడు యెవరికో పూని మా నట్టింట్లో లంకెల బిందెలున్నయంటే నట్టిల్లంతా తవ్వించాము. పదిపదిహేనడుగులలోతుకితవ్వించాంలె!" అన్నాను.

"తవ్విస్తే యేమైంది? దొరకలా?" అన్నది అవ్వ.

"ఆఁ. దొరక్కేం? దొరికినాయి" అన్నాను.

"యేమిటి !! లంకెలబిందెలా? మరి యింకా డబ్బంటావు యెందుకూ?" అన్నది అవ్వ.

"లంకెలబిందెలుగాదుదొరికింది, యెముకలపిడత!" అన్నాను.

"వోరి నీదుంపతెగా! నిజంగానే లంకెలబిందెలు దొరికినయ్యను కొన్నానే! మొత్తానికి యింట్లో గుంటపెట్టావన్నమాట!" అన్నది అవ్వ.

"గుంటపెట్టటమే గాదు. గంటగూడా వాయించాము. బిందెలకి చెవుడేమో, వినపడదేమోనని!" అన్నాను.

"ఆఁ. అదిసరేగాని-జాతకం చూపించుకొన్నావా!" అన్నది.

"ఆహా. చూపించుకొని పదేళ్ళయ్యింది. నాకు యిరవై యేళ్లువచ్చేసరికి పెద్ద లక్షాధికారినవుతానని వున్నది. యిప్పుడు నాకు ముప్పయ్యేళ్లు. ప్రస్తుతం భిక్షాధికారిగా మాత్రం వున్నాను" అన్నాను.

"ఆఁ, మంచిదే. అబద్ధం ఆడగల్గుదువా?" అని అడిగింది.

"అది మనచేతగాదే" అన్నాను.

"అయితే మోసంచెయ్యగలవా?" అన్నది.

"అది మనకి సరిపడదు!" అన్నాను.

"అయితే నువ్వు శుంఠ నన్నమాట. యీ రెండూ చేతగానివాడికి వొక్కసారిగా అంతడబ్బు సులుసూత్రంగా యెట్లా వస్తుంది మరి? ఆఁ, సులుసూత్రమంటే గ్యాపక మొచ్చింది! మాపటి కొక కథ చెపుతా. ఆమాదిరిగా చేసి చూడు." అన్నది అవ్వ.

రాత్రికి అందరం అన్నాలుతిన్నాక వినమంటూ అవ్వ వొకకథ ఆరంభించింది; నేను వూఁ కొట్టుతున్నాను–

నాయనా, వొకవూళ్లో దురాశయ్య అని వొక బీద వాడు వుండేవాడు. వాడికి పెళ్ళయింది. పిల్లాజెల్లా వున్నారు.

అయితే యేమయ్యిందంటే యీదురాశయ్య వొత్తి సోమరిపోతు, పనిచెయ్యాలంటే మహాబద్ధకం. యివతలి పుల్లదీసి అవతలబెట్టేవాడు గాదు. కోతలుమాత్రం–అబ్బో

తెగకోసేవాడు. అదెంతభాగ్యం అనేవాడు, యిదెంతపని అనేవాడు! కూతలార్భాటమేగాని, కుప్పలో గింజలేదన్నట్లు ఆచరణమాత్రం శూన్యం.

అట్లాగని తిండికి యేమన్నా వెనకాడతా డనుకొన్నావా? తిండికి దండి, పనికి బండా అన్నట్లు తిండి మాత్రం ముప్పూటలా సుష్ఠుగా తినాల్సిందే.

అందులోనూ అనేక శీలాలు, అనేక పట్టింపులు, యిదుగో. కూరలో వుప్పు తక్కువనేవాడు; అదుగో ఆ పచ్చడి కారంలేక చప్పగా వుందనేవాడు. "తీసుకురారాదా. అన్నీ బాగాచేస్తాను" అని భార్య అంటే తిట్టికొట్టేవాడు. ఆడదానికి అంత మదమా? మొగవాణ్ణి యెదిరించిమాట్లాడుతుందీ? హవరా!

వూళ్లో యెక్కడ పెళ్లివున్నదా, యెక్కడపేరంటం వున్నదా అని కాచుకుని వుండేవాడు. యిక పిలిచిందే తడవుగా పప్పన్నానికి బైలుదేరేవాడు. రోజూ పప్పన్నాలు వుంటయ్యా? మరి భోజనంలోకి రుచులుగావాలయ్యె. అందుకని యిరుగింటికి పొరుగింటికిపోయి కూర అడిగిరా కుమ్మఅడిగిరా అని భార్యని పంపేవాడు. యిరుగుపొరుగువాళ్ళకి యీ సోమరిపోతుని జూసి చీదరింపుగావున్నా వాడి భార్యమొఖంచూసి రోజూ యెవరోఒకరు యేదోవొక కూర పెట్టేవాళ్ళు.

భార్యా పిల్లలూ చాకిరీజేసుకొచ్చి పెడితే, త్రేవని త్రేన్చుతూ, మీసాలుసవరించుకొంటూ వూళ్లో పదిమందీ కూచున్నచోటుకి పోయి, అందరికంటే యెక్కువగా కోతలుగోసేవాడు.

కాని, కాలం యెల్లకాలం అట్లాగే వుంటుందా? యిరుగుపొరుగువాళ్లు యెంతకాలమని కూరలందిస్తారు! వొక నాడు రెండునాళ్లు-అంతేగా! అదీగాదయ్యా భార్యాపిల్లలు, యెంతకాలమని తెచ్చిపెడతారు? అసలే కరువుకాలమయ్యె.

అందువల్ల సులుసూత్ర మేమిటా అని ఆలోచించాడు. ఆలోచించి వొక షావుకారు దగ్గిర కెళ్ళాడు.

వెళ్ళి, "యేమండోయ్, వొక వందరూపాయలు. అప్పివ్వండి, మళ్ళీ తొందర్లోనే మీకు యిచ్చేస్తాను." అన్నాడు.

ఆ షావుకారు నమ్మలేదు. వీడేమో సోమరిపోతు వెధవయ్యె, బాకీ యెట్లా తీరుస్తాడు? షావుకారు సమాధానం యివ్వకుండా ఆలోచనలోపడ్డాడు.

"సందేహించకండి, అంత తీర్చలేనన మీకు భయముంటే నోటు వుండనేవుంటుందిగా. యేదన్నా పనిచేశన్నా మీ బాకి తీర్చలేనంటారా?" అన్నాడు దురాశయ్య.

ఆ షావుకారుకి నిజమేననిపించింది. నోటు వుంటుందయ్యె. అంత తీర్చలేనప్పుడు తనకి పొలమనీ అదనీ యిదనీ బోలెడంతపని వున్నదిగా? పోనీ, పనిచేయించు

కోవచ్చూ. అందేగాక, వడ్డీ పడ్డీ లేకుండా తనవద్ద డబ్బు మూలుగుతుంటేమాత్రం లాభమేమిటి? రూపాయుంటే రెండు రూపాయలు సంపాయించాలిగాని, శంకయిపెట్టుకొని కూచుంటే డబ్బు పెరిగేదెట్లా?

అందుకల్లి "సరే, యింటికొచ్చి అప్పుగావాలని నోరుతెరచి అడిగావు. అదీ కక మనవూరివాడివీ, సాటి కులంవాడివీ యివ్వకపోతే లోకు లేమంటారు? కనక, వందరూపాయలూ నువ్వడిగినట్టు యిస్తున్నా. డబ్బురూపేణా తీర్చినా సరే, పేమా, నువ్వొన్నట్టు-నా కేదన్నా పనిచేసిపెట్టి తీర్చు. అట్ల మరిచిపోయావు వడ్డీమాత్రం నూటికి రెండున్నర. యిష్టమేనా?" అన్నాడు షావుకారు.

"అదంతా మీకెందుకు. యివ్వండి. వడ్డీ రెండున్నర గాకపోతే మూడున్నర అయితేమాత్రం పేచకాదుతానా? తీర్చకపోతే అప్పడనండి ఫలానివాడు యిట్లాంటిసన్నాసి అని!" అన్నాడు దురాశయ్య.

షావుకారు డబ్బిచ్చాడు. అదితీసుకొని దురాశయ్య యింటికి వెళ్ళాడు.

యిట్లా పదిమందిషావుకార్ల దగ్గర నాలుగు వేల రూపాయలు అప్పుతెచ్చాడు ఆ డబ్బుని యేంచెయ్యాలో అతడికి తోచలేదు, రాత్రి నిద్రగూడా పట్టలేదు.

బాగా పొద్దుపోయినాకమాత్రం నిద్రపట్టింది. ఆ నిద్రలో అతనికి కలవచ్చింది. ఆ కలలో యేమనుకొంటు

న్నాడంటే—

"భగవంతుడా! నువ్వు నీభక్తుడు యేది అడిగినా యిస్తావని మా పురాణకాలక్షుల్నారు పుస్తకాలుచూసి చెపుతున్నారు. కానా, యీమధ్య నువ్వు యెవరికి యేమీ వరాలు యిచ్చినట్టు కనపడటంలేదు. కాని, నావిషయంలో మాత్రం నువ్వు యిచ్చితీరాలి. యెందుకంటావా, మహానుభావా, నన్ను నువ్వు యెరగవా? నేను నీ భక్తుణ్ణిగాడా? ఆంజనేయుడికంటే నేను తీసిపోయానా? మార్కండేయుడికంటే నేను పనికిరానా? ధ్రువుడు నాకంటే యేమియెక్కువ? ప్రహ్లాదుడు నాకంటే యెక్కగాడా? వీళ్ళందరికీ నువ్వు వరాలు యివ్వలేదా? మరి నాకెందుకు యివ్వవు? నే నేమి పాపంచేశాను? నేను యెవర్నీ హింసింపలేదే? ఆఖరికి భూదేవి బాధపడుతుందని నేను నాగలిగూడా దున్నటంలేదే? భూదేవతని పారతో చెక్కాలనీ, పలుగుతో పొడవాలిసివస్తుందనీ నేను కూలిపనిగూడా చెయ్యకుండా వూరుకొన్నానే? యేమదేవా! నాపెళ్ళాన్ని రోజూ కొడుతున్న మాట నిజమే. అయితే, అది నాపెళ్ళాం. నాపెళ్ళాన్ని కొట్టుకొంటాను, తిట్టుకొంటాను. దానికీ భక్తికీ యేమి సమ్మంధం? పెళ్ళానికి పుస్తెగట్టింది పూజించటానికేనా? ఏమి భగవంతా! యిక కనపడవా? నా మొర ఆలకించవా? నీభక్తుడు నశించిపోవలసిందేనా?"

అని దురాశయ్య భగవంతుణ్ణి అనేకవిధాల కలలో

ప్రార్థించాడు. ప్రార్థిస్తే భగవంతుడు చూస్తూ వూరుకొంటాడా? తనవుద్యోగం భక్తులకి వరాలు యివ్వటమేనయ్యె. లేకపోతే, వుద్యోగం వూడిపోదూ?

అందువల్ల వెంటనే భగవంతుడు కలలో కనపడి "భక్తా! నీభక్తికి మెచ్చాను, యేంకావాలో కోరుకో" మన్నాడు.

అప్పుడు దురాశయ్య పరమానందభరితుడయ్యె— "నేను పెద్దగా వరాలడిగి నిన్ను కష్టపెట్టను. చిన్నవరమే అడుగుతాను. యేమిటంటే, యివాళ నేను పదిమందిదగ్గర నాలుగు వేలరూపాయలు అప్పుతెచ్చాను. యీఅప్పుని వాళ్ల అడక్కుండా చేస్తే, యీడబ్బు కొంతమందికి అప్పుగా యిచ్చి ఆ వచ్చినడబ్బుతో మంచిమేడ కట్టించుకొంటాను. పదెకరాలపొలం కొంటాను. పెళ్ళానికి నగలుచేయిస్తాను. యీ పదెకరాల్లోవచ్చినఆదాయంలో యెక్కువ భాగం అప్పులకి యిస్తాను. అది వడ్డీలుపెరుగుతుంది. ఆడబ్బుతో యింకా పొలంకొంటాను. ఆమొత్తం, పొలంలోది మళ్ళీ అప్పులిస్తాను. చాలాడబ్బు వస్తుంది. ఆఖరికి అట్లా పెరిగి పెద్ద లక్షాధికారినవుతాను!!! అందువల్ల యేదో నిన్ను నమ్మిన భక్తుణ్నిగనక అప్పులవాళ్ళు ఆడబ్బు నన్ను అడకుండాచెయ్యి" అన్నాడు.

అంతట భగవంతుడు బాగా ఆలోచించి యేమన్నాడంటే—

గొప్పభక్తుడివేఅయినా చిన్నవరమే అడిగావు; బాగానే వున్నది. కాని, యిక్కడొక తిరుగుడు వచ్చింది. యేమంటే, త్రేతాయుగంలోనూ, ద్వాపరయుగంలోనూ కృతయుగంలోనూ నేను అనేకమందిభక్తులకి అడిగినవర మల్లా లేదనకుండా యిచ్చాను. అట్లా యివ్వటంమూలంగా కొన్ని లిటిగేషన్లు వచ్చాయి. అందుకు బ్రహ్మా,శంకరుడూ యింకా తక్కినదేముళ్ళూ నన్ను కోప్పడ్డారు. యీకలియుగ కాలంలోనైనా కాస్త మెళకువగావుండి, భక్తులు అడిగిన దల్లా యివ్వకుండా కొంచెం కంటిషన్సుపెట్టి యిమ్మన్నారు. అందుచేత తిరుగుడొచ్చింది'' అని యేమిటేమిటో దేముడు చెపుతూంటే—

''అయితే అసలు వరమే యివ్వవా యేమిటయ్యా దేముడా? నా భక్తిఅంతా బుగ్గిపాలేనా?'' అని దురాశయ్య అడిగాడు.

''అసలివ్వకపోతే భక్తులకి ఆగ్రహంరాదూ! సరే, విను. నువ్వడిగినదంతా యిస్తే నావుద్యోగం యేమవు తుందో! మీభూలోకానికిమల్లే మా స్వర్గలోకం మొదలైన లోకాల్లో నిరుద్యోగం యెక్కువయింది. యెందుకంటే, మాకంటే పుణ్యాత్ములూ, మహాత్ముగలాళ్ళు అయిన లక్షాధి కారులూ, జమీందారులూ మొదలైనబాపతు అంతా నరకా నికిపోకుండా అందరూ స్వర్గం మొదలైన మా లోకాలకి వస్తున్నారు. అందువల్ల బ్రహ్మకో మరెవరికో కోపమొచ్చిం

దనుకో. అప్పుడేమౌతుంది నాపని? యే జమీందారుకో యిచ్చాను నీ వుద్యోగం పొమ్మంటాడు. అర్థమయిందా? కనక నువ్వు యెవరిదగ్గరైతే అప్పుతెచ్చావో వారు బతికున్నంతకాలమూ నిన్ను అడక్కుండా చేస్తా! సరా?" అన్నాడు దేముడు.

"ఓ, యింకేంకావాలి! చాలు" అన్నాడు దురాశయ్య.

దాంతో దేముడు వరమిచ్చి వెళ్ళిపోయాడు. ఆప్రకారం మర్నాడు దురాశయ్య ఆడబ్బుని ఒక భూస్వామికి నూటికి అయిదురూపాయల వడ్డి చొప్పున అప్పుగాయిచ్చాడు.

కాలం జరిగిపోతున్నది. ఐదేళ్ళవరకూ ఆడబ్బు అడగలేదు మన దురాశయ్య. యెందుకంటే వడ్డి పెరుగుతున్నదిగా? మరి దురాశయ్య తెచ్చినడబ్బుని ఆషావుకార్లూ అడగలేదు వరప్రభావంవల్ల.

సరే, యింతలో యేమయ్యిందంటే- ఆ పదిమంది షావుకార్లూ చచ్చిపోయారు. వాళ్లు చచ్చిపోయినాక వరప్రభావం వుండదుగా! అందువల్ల వారికొడుకులు బాకీ ఇమ్మంటూ వొత్తిడి ప్రారంభించారు.

ఆమీద దురాశయ్య తాను అప్పుయిచ్చిన భూస్వామి దగ్గర కెళ్ళి డబ్బు తెమ్మన్నాడు. యిరవైనాలుగు వేలు అయింది అన్నాడు. 'పోయి దేముణ్ని అడుగు. దేముడు యివ్వమంటే యిస్తాను." అన్నాడా భూస్వామి.

ఆపర్నే ఆరాత్రికి కలలో దురాశయ్య దేవుడిని పిలిచి, ''యేమి టీ అన్యాయం? నాడబ్బు నాకు యివ్వ దేమిటి ఘాస్వామి?'' అన్నాడు.



అప్పుడు దేముడేమన్నాడంటే — ''నీకుమల్లేనే ఆయనా వరమడిగాడు. తాను నాలుగువేల రూపాయలు నీదగ్గిర తెచ్చానని, ఆడబ్బుని శాశ్వతంగా అడక్కుండా వరంయివ్వమనీ అడిగాడు, యిచ్చాను. అదీ కారణం''

''మరి నాకు ఆ వరం యివ్వలేదేం?'' అన్నాడు దురాశయ్య.

"ఆయనా, నువ్వూ వొకటా? నక్కెక్కడ, నాగలోక మెక్కడ? ఆయనేమో పెద్ద పలుకుబడిగల మనిషయ్యె. నా వుద్యోగం వూడినా మళ్లీ యిప్పించగల తాహతుగలవాడయ్యె. అంతేగాక, రోజూ కొబ్బరికాయలు గొట్టి పూజచేస్తాడు. అట్లా నువ్వు చేశావా? అందువల్లనే రుణదాతలు చచ్చిపోయేవరకూ నిన్ను అడక్కుండా చేశాను. వాళ్లు చచ్చిపోయారుగనక వాళ్ళకొడుకులు రుణం చెల్లించమని నిన్ను అడుగుతున్నారు యిక యీ ఘూస్వామంటావా అప్పులాడు - అంటే నువ్వు - శాశ్వతంగా అడక్కుండా వరం పుచ్చుకున్నాడు. అందువల్ల నువ్వు చచ్చిపోయినా నీపిల్లలుగానీ, నీ మనుమలుగానీ యెవరూ అడగటానికి ఆధారంలేదు. సరా? యిక వస్తా!" అని దేముడు వెళ్లిపోయాడు. Acc. NO. 1272

దురాశయ్య నోరువెళ్ళబెట్టాడు. ఆతర్వాత, తన కప్పు యిచ్చినపదిమంది షావుకార్ల పిల్లలూ దావా వేశారు దురాశయ్యమీద; వున్నదంతా వేలం వేయించారు. యిదివరకి యిట్లూవాకిలీ, కొంత యింటిస్తలమూ వుండేవి. యిప్పుడు అవిగూడా లేకుండాపోయినయ్! అదిరా నాయనా, కథ! దురాశ దుఃఖంచేటు. సులుసూత్రం అనుకొంటే అంతే అవుతుంది అని అవ్వ మంచంమీద మేనువాల్చింది.